

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 7 | నవంబర్ | 2025 | పేజీలు : 21




# పరేషాన్



- పత్తి రైతుకు తేమ తంట
- వర్షాలతో పత్తిలో తేమ శాతం
- సీసీఐ కేంద్రాలలో కొనుగోలుకు నిరాకరణ
- పంట కొనుగోళ్లలో పరిమితి కుదింపు
- లబోదిబోమంటున్న రైతులు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, నవంబర్ 6, మేజర్ న్యూస్: ఉమ్మడి జిల్లాలో పత్తి రైతులను తేమ సమస్య వెంటాడుతోంది. ఎప్పుడు వర్షం వస్తుందో తెలియని పరిస్థితి ఉంది. గత 20 రోజులుగా వరుస వర్షాల వల్ల పత్తి రంగు మారింది. ఏరిన పత్తిని ఆరబెట్టుకోవడానికి అవకాశం లేకుండా పోయింది. దాంతో పత్తిలో తేమ శాతం సుమారు 20 వరకు ఉంటుందని రైతులు పేర్కొంటున్నారు. ఏరిన పత్తిని ఆరబెట్టకుండా కుప్పగా పోయడంతో తేమ కారణంగా రంగు మారింది. ఇటీవల సిసిఐ ఉమ్మడి జిల్లాలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది. అయితే రైతులు స్లాట్ బుక్ చేసుకొని సిసిఐ కేంద్రాలకు పత్తి ని తీసుకెళ్లితే తేమ శాతం ఎక్కువగా ఉందంటూ మిగతా 2లో..

## ఆర్టీసీ బస్సుల్లోనే సుఖాంత ప్రయాణం

- మేడారానికి 4000 బస్సులు
- మేడారంలో ఆర్టీసీ బస్టాండ్ కు భూమి పూజ
- కరీంనగర్ జోన్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి సోలోమాన్

2 లో



## బ్రతుకంతా ప్రజా సమస్యల కొట్లాటకే అయింది

- రాష్ట్రం కోసం ఎక్కడ ఉద్యమం జరిగిన హుజురాబాద్ నాయకత్వం వహించేది
- ఇంకెక్కడిది ఉద్యమం అని కొందరు మాట్లాడుతున్నారు
- ఈ మాటలు ఉద్యమ ద్రోహులు మాత్రమే మాట్లాడుతారు
- 25 ఏండ్లుగా నా చరిత్ర మీ కళ్ల ముందు ఉంది
- మీ ఇంట్లో ఒకడిలా అప్పుడు ఉన్న ఇప్పుడు ఉన్న ఎప్పటికీ ఉంటా
- ఎంపీ ఈటల రాజేందర్
- వివిధ పార్టీల నుండి బీజేపీలో భారీగా చేరికలు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఈటల

7 లో



## ఏసీబీ వలలో అవినీతి ఏఈవో

- రైతు బీమా కోసం రూ.20వేలు డిమాండ్
- రైతు కుమారుడి వద్ద రూ.10వేలు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్గా పట్టుబడిన వైనం



5 లో

## వరంగల్‌లో ఆర్ఎస్ బ్రదర్స్ షోరూమ్ ప్రారంభం

సందడి చేసిన ప్రముఖ సినీ తార శ్రీ లీల



2 లో

# పరేషాన్

మొదటి పేజీ తరువాయి..

కొనుగోలుకు నిరాకరిస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఇప్పటికే వర్షాల వల్ల పత్తి పంట దెబ్బ తిని దిగుబడి సగానికి పడిపోయింది. పత్తిలో 8 నుంచి 12 లోపు తేమ శాతం ఉంటేనే సిసిఐ కేంద్రాలలో మద్దతు ధర క్వింటాకు రూ. 8100 చెల్లించనున్నారు. అయితే ప్రస్తుతం పత్తి రైతులు పత్తిని ఆరబెట్టుకునే అవకాశం లేకపోవడంతో మద్దతు ధర పొంద లేని పరిస్థితి నెలకొందనే వ్యాఖ్యలు రైతు సంఘాల నేతలు వ్యక్తం చేస్తు న్నారు. కనీసం 20 శాతం వరకు తేమ శాతం పరిగణలోకి తీసుకొని కొను గోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఒక ఎకరానికి 7 క్వింటాల్ పరిమి తిని పెంచి గతంలో మాదిరిగానే ఎకరానికి 12 క్వింటాల్ పరిమితిని చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పరేషాన్... రైతులు పత్తిలో తేమ పరిమితి విషయంలో అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండగా ఇటు వ్యాపారులు సీసీఐ జిన్నింగ్ మిల్లుల కేటాయింపులో అవలంబిస్తున్న నిబంధనల కారణంగా అనేక మిల్లులు మూ తపడే పరిస్థితి ఉందని వాపోతున్నారు. కపాస్ యాప్ ద్వారా ఇబ్బందులు ఎదురవుతున్నాయని అభిప్రాయపడు తున్నారు. ఈ పరిస్థితుల్లో తెలంగాణ కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ వీటిని సడలించకపోతే పత్తి కొనుగోలు చేయమని హెచ్చరిస్తున్నారు. సిసి ఐ నిబంధనల కారణంగా రైతులకు రవాణా ఖర్చులు పెరుగుతున్నాయని సత్వరమే ఈ పద్ధతిని నిలిపి వేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఆర్టీసీ బస్సుల్లోనే సుఖాంత ప్రయాణం



తాడ్వాయి నవంబర్ 06మేజర్ న్యూస్ సూర్య : మేడారం వచ్చే భక్తులు ఆర్టీసీ బస్సుల్లోనే సుఖాం తం ప్రయాణం ఉంటుం దని కరీంనగర్ ఆర్టీసీ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి సోలోమన్ అన్నారు. వచ్చే యేడాది జనవరి28 నుంచి జరిగే మహా జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున వస్తారు. కనుక భక్తులకు సౌకర్యార్థంగా గురువారం మేడారంలో నూతన ఆర్టీసీ బస్టాండ్, పార్కింగ్ స్థలం కు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరిలో జరిగే మహా జాతర పురస్కరించుకొని మేడారం మహా జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని విధాలుగా సౌకర్యంగా ఏర్పాట్లు చేస్తున్నామని భక్తులకు క్యూలైన్లు, త్రాగునీరు,మరుగుదొడ్లు,భక్తులు వేచి ఉండే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ జాతరకు ఆర్టీసీ సుమారుగా 4000 బస్సులను భక్తులకు అందుబాటులో ఉంచుతుందన్నారు.భక్తులందరూ ఆర్టీసీ బస్సుల సేవలను ఉపయోగించుకోవాలని ప్రైవేటు వాహనాలలో ప్రయాణించే రాదని, ఆర్టీసీ బస్సుల్లో జాతరకు అమ్మవారి గద్దెల దగ్గరగా చేరుకునే విధంగా ఏర్పాటు చేస్తున్నామని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రీజియన్ మేనేజర్ విజయ భాను,డిప్యూటీ రీజినల్ మేనేజర్ మహేష్, భాను కిరణ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్ర సింగ్, డిపో మేనేజర్ రవిచంద్ర, కాంట్రాక్టర్ లింగాచారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్‌లో ఆర్ఎస్ బ్రదర్స్ షోరూమ్ ప్రారంభం

### సందడి చేసిన ప్రముఖ సినీ తార శ్రీ లీల

వరంగల్ టౌన్, నవంబర్ 6, మేజర్ న్యూస్ సూర్య: రీటైల్ వ్యాపారంలో బ్రాండ్ ఇమేజ్ సృష్టించిన ఆర్.ఎస్.బ్రదర్స్ దక్షిణ భారతదేశంలో విస్తరణలో భాగంగా గురువారం తెలంగాణలో చారిత్రక వరంగల్ నగరంలో తమ సరికొత్త షోరూమ్ అంగరంగ వైభోగంగా శుభారంభం చేసింది. వ్యాపా రరంగంలో ప్రముఖ దార్శనికులైన పి.వెంకటేశ్వర్లు,ఎస్. రాజమౌళి,టి .ప్రసా దరావు, దివంగత పి.సత్యనారాయణ సుదూర దృష్టితో ప్రణాళికాబద్ధంగా నెలకొల్పిన ఆర్.ఎస్.బ్రదర్స్ సంస్థ – సంప్రదాయాన్ని, ఆధునిక ఫ్యాషన్లను మేళవించి భారతదేశ వ్యాప్తంగా కొనుగోలుదారులకు చేరువవుతోంది. అందు లో భాగంగా వరంగల్లోని సరికొత్త షోరూమ్ వైవిధ్యభరితమైన అభిరుచులు కలిగిన నగరవాసుల హృదయాల్ని దూరగొనేలా ప్రారంభించింది. ప్రముఖ సినీతార శ్రీలీల ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతిని వెలిగించి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా నూతన షోరూమ్ను సంద ర్శించి వరంగల్లోని షాపింగ్ప్రియులకు ఇది అందమైన కొనుగోలు గమ్యంగా నిలుస్తుందని అన్నారు.ఈ సందర్భంగా ఆర్.ఎస్.బ్రదర్స్ రీటైల్ ఇండియా లిమిటెడ్ సంస్థ డైరెక్టర్లు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ వినియోగదారుల అభిరుచుల వైవిధ్యానికి తగినట్లుగా తమ బ్రాండ్ మరింతగా విస్తరిస్తుందని అన్నారు. మారుతున్న పోకడలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు నాణ్యతతో,





సరసమైన ధరలతో కొత్తదనాన్ని అందించగలమని, ఇతర ప్రాంతాలలో కూడా కొత్త షోరూమ్స్ నెలకొల్పనున్నామని చెప్పారు.వరంగల్లో షోరూమ్లో విక్రయానికి అందుబాటులో ఉంచిన వస్త్ర వైవిధ్యంలో– కుటుంబంలోని అన్ని తరాల అభిరుచులను ప్రతిబింబించే వుమెన్స్వేర్, మెన్స్వేర్, కిడ్స్వేర్ రూ.149ల ప్రారంభ ధరతో కొనుగోలుదారులను ఆకట్టుకున్నాయి. కంచిపట్టు చీరలు, డిజైనర్ లెహెంగాలు మొదలుకుని పర్వదినాల్లో ధరించే కుర్తాలు, ఆకర్షణీయమైన వెస్టన్వేర్ వంటివి కొనుగోలుదారులను ఆకర్షిస్తు న్నాయి. సంస్థ ఛైర్పర్సన్, హోల్ టైం డైరెక్టర్ పొట్టి వెంకటేశ్వర్లు , తమ వరంగల్ షోరూమ్లో వెడ్డింగ్ కలెక్షన్స్, పెళ్లి కుమార్తె సంప్రదాయ వస్త్రాలం కరణకు సంబంధించిన సాధికారికమైన పనితనంలోని ప్రత్యేకత గురించి వివరించారు.సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సీర్ల రాజమౌళి ఋ భారతదేశ వ్యాప్తంగా కొనుగోలుదారుల అభిరుచుల్ని, తాజా ఫ్యాషన్లను ప్రతిబింబించే వస్త్రశ్రేణి తమ వద్ద లభిస్తోందని చెప్పారు.హోల్ టైం డైరెక్టర్ తిరువీధుల ప్రసాదరావు వరంగల్వాసులకు హృదయపూర్వక స్వాగతం పలుకుతూ వరంగల్లోని కొనుగోలుదారులు మెచ్చుకునే వైవిధ్యభరిత వస్త్రశ్రేణి ఆకర్షణీయమైన ఫ్యాషన్లతో, అందుబాటు ధరలలో ఒకే చోట లభిస్తోందని, పండుగలు, వివాహాది శుభకార్యాలకు అవసరమైన షాపింగ్ కోసం తమ షోరూమ్కి విచ్చేయాల్సిందిగా కోరారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

### పేదల కళ్లలో ఆనందం నింపడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

### ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాల కార్యక్రమంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ లకు ఘన స్వాగతం

పరకాల, నవంబర్ 6, మేజర్ న్యూస్ సూర్య: అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల మండలం నాగారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం లో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ తో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొని రిబ్బన్ కట్ చేసి ఇండ్ల ప్రారంభోత్సవం చేశారు. అంతకు ముందు డప్పు చప్పుళ్ళు, కోలాటాలు, బోనాలతో ఎమ్మెల్యే, కలెక్టర్, అధికారులకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఎమ్మెల్యే స్వీట్ తినిపించి, శాలువాలతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలోని నాగారం గ్రామంలో ప్రథమంగా ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. పేదల కళ్ళల్లో ఆనందం నింపడమే ప్రభుత్వ లక్ష్యం అని,ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి



ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, సీఎంఆర్ఎఫ్ ,కళ్యాణ లక్ష్మి, తదితర సంక్షేమ పథకాలను అందజేస్తుందన్నారు. గ్రామంలోని సిద్దోజు సరిత, తూముల స్వరూప, కలకొండ రమాదేవి, బొజ్జ శ్రీమతి, జాలిగపు శోభ, చిట్టిరెడ్డి భాగ్యలక్ష్మి, గౌరు శిరీష లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ డాక్టర్ నారాయణ, పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడీ హరికృష్ణ, డీఈ రవీందర్, తహసీల్దార్ విజయలక్ష్మి, సంబంధిత శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేంతవరకు

# పోరాటం కొనసాగిస్తాం : బీసీ జేఏసీ నేతలు

ములుగు, నవంబర్6, మేజర్ న్యూస్ సూర్య: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బ్లాక్ బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ అధ్యక్షత వహించగా జిల్లా చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముంజాల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేయాలని, 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. వచ్చే పార్లమెంట్ సమావేశంలో బీసీల రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని కోరారు. బీసీలకు న్యాయం జరగాలంటే రాజకీయ పార్టీల బీసీ ఎంపీలు, మంత్రులు తమ పదవులకు రాజీనామా చేయాలని పిలుపునిచ్చారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు అయ్యేంతవరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. రాజకీయాలకతీతంగా బీసీల హక్కుల సాధన కోసం మరో ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పార్టీల జెండాలు ముఖ్యం కావు, ఎజెండా బీసీ అయి ఉండాలని అన్నారు. బీసీ ఉద్యమంలో మైనార్టీలు, ఎస్సీ, ఎస్టీలు, కుల సంఘాలు, ఉద్యోగ సంఘాలు, మేధావులు, విద్యార్థులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు మోకు దెబ్బ, గుండెబోయిన బిక్షపతి, రామంచి రామ



ప్రతాప్, కందకట్ల సారయ్య, యాసబోయిన సాంబయ్య యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వీరబాబు, గంద్రకోట జంపన్న, గోల్కొండ రాజు, ముత్యాల రాజు, బొమ్మకంటి రమేష్ వర్మ, కారు పోతుల యాదగిరి, కాకి రవిపాల్, భూక్య దేవా నాయక్, పి. శ్యామల నాయక్, మెరుగు రాజు యాదవ్, కుక్కల సంపత్, గుండు రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ ను కలిసిన ములుగు జర్నలిస్టులు



ములుగు క్రైమ్, నవంబర్ 06: (మేజర్ న్యూస్ సూర్య ): తెలంగాణ రాష్ట్ర అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ని హైదరాబాదులో గురువారం ములుగు జర్నలిస్టులు, ఐ. జే. యూ ములుగు జిల్లా అధ్యక్షులు షఫీ హమ్మద్, ఉపాధ్యక్షులు బేతి సతీష్ యాదవ్, కార్యదర్శి చిదిరాల వాసు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ములుగు జిల్లా జర్నలిస్టుల స్థితిగతులు, పరిస్థితులను ప్రెస్ అకాడమీ చైర్మన్ కు వివరించారు. అనంతరం రంగారెడ్డి జిల్లాలోని పొద్దుటూరులో గల ప్రగతి రిసార్ట్ లో జరిగిన తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐ. జే. యూ) రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో వారు పాల్గొని ములుగు జిల్లాలో ఐజేయూ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలను వారు ఈ సమావేశంలో వివరించారు. అదేవిధంగా ఐ జే యూ ఆధ్వర్యంలో ములుగు జిల్లాలో చేపట్టిన సభ్యత నమోదు పుస్తకాలను రాష్ట్రస్థాయి బాధ్యులకు ఈ సమావేశంలో అందించడం జరిగింది. రాష్ట్రంలోనే మొట్టమొదటిగా సభ్యత్వాలు పూర్తి చేసినందుకుగాను రాష్ట్ర నాయకత్వం ములుగు జిల్లా ఐ జే యూ నాయకులను అభినందించారు. అంతేకాకుండా ములుగు జిల్లా ఐ జే యూ నాయకులు షఫీ,సతీష్,వాసు లు ఇటీవల హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా గెలుపొందిన రాజేష్ యాదవ్ ను సైతం కలిసి శుభాకాంక్షలు తెలియడంతో పాటు శాలువాలతో సన్మానించి అభినందించారు. అదేవిధంగా ఐ జే యూ జాతీయ నాయకులు,సీనియర్ జర్నలిస్టు దేవులపల్లి అమర్ ని సైతం మర్యాదపూర్వకంగా కలిసారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం సాయంత్రం వరకు కొనసాగింది.

# మార్కెట్ పరిధిలో లైసెన్స్ లేకుండా వ్యాపారం నిషేధం

### రైతు సంక్షేమమే లక్ష్యం: రేగ కళ్యాణి

ములుగు, నవంబర్6, మేజర్ న్యూస్ సూర్య : ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో లైసెన్స్ లేకుండా ఎవరూ పంట కొనుగోలు వ్యాపారం చేయరాదని మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి హెచ్చరించారు. గురువారం ములుగు మార్కెట్ కమిటీ కార్యాలయంలో కమిటీ కార్యదర్శి సోనియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పంట కొనుగోలు వ్యాపారస్తుల సంఘం ప్రత్యేక సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులు పండించిన ప్రతి పంటను కొనుగోలు చేయాలని వ్యాపారస్తు లను కోరుతూ, కళ్యాణి మాట్లాడు తూ గత ఏడు సంవత్సరాలుగా పాలకవర్గం లేక మార్కెట్ కమిటీ అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నదని, ఇప్పుడు మార్కెట్ యార్డు అభివృద్ధికి బాటలు వేస్తానని తెలిపారు. లైసెన్స్ లేకుండా పంట కొనుగోలు వ్యాపారం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, తూకం విషయంలో రైతులను మోసం చేసే కాంటాలను సంబంధిత శాఖ ద్వారా కేసులు నమోదు చేస్తామని చెప్పారు. లైసెన్స్ లేని పత్తి కొనుగోలుదారులను నివారించి, రైతుల దగ్గర నుంచే ప్రభుత్వం పత్తి కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని వివరించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇప్పటికే ప్రారంభమైనట్లు పేర్కొంటూ, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల ఖాతాల్లో ధాన్యం కొనుగోలు డబ్బులు సకాలంలో జమ అయ్యేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చెప్పారు. మిల్లర్లు ధాన్యం కొనుగోలు విషయంలో అలసత్వం ప్రదర్శిస్తే వారి లైసెన్సులు రద్దు చేయబడతాయని స్పష్టం చేశారు. రైతన్న లేకుంటే మనం లేము, రైతు సంక్షేమమే మన ధ్యేయ మని కళ్యాణి తెలిపారు. ఈ సమావేశంలో ములుగు జిల్లా పంట కొనుగోలు వ్యాపారస్తుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## స్నేహితుడి కుమారునికి

## ఆర్థిక సాయం అందజేత



గీసుగొండ నవంబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య)1989-90 లో గీసుగొండ జెడ్పీఎచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి చదివిన చింతలపల్లి గ్రామానికి చెందిన ఓంకారం చిన్న కొడుకు రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయాడు.ఈ సందర్భంగా స్నేహితుడు ఓంకారం కుమారుడికి మిత్రులు రూ.19 వేలు ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. కార్యక్రమంలో ఎం రవీందర్,సారం పెల్లి రాజిరెడ్డి నాంపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఏ.బి.ఆర్ ఆర్థిక సాయం



గీసుగొండ నవంబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య): గీసుగొండ గ్రామానికి చెందిన సారంపల్లి గోపాల్ రెడ్డి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని,అలాగే దౌడు ఎల్లస్వామి అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి బాధిత కుటుంబాలకు రూ.5వేలు చొప్పున రూ.10 వేలు పంపగా జిల్లా నాయకులు వీరగొని రాజ్ కుమార్,అల్లం మర్రెడ్డి,రడం భరత్,పాక్స్ చైర్మన్ రడం శ్రీధర్ బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దౌడు బాబు,కోల కుమార స్వామి,మేకల యాకుబ్,పొగాకు భిక్షపతి,దొనికేల రాములు,రామా కుమారా స్వామి,దౌడు నర్సయ్య,రాగిరి రాజేందర్,మంద అనిల్, దౌడు రాజు, కురిమిల్ల వేణు,షరీఫ్,దౌడు రాజేష్ , పాకనాటి సురేష్,కోట ఐలయ్య ,దౌడు భిక్షపతి ,దౌడు రాంబాబు,కోట నగేష్ , దౌడు దేవేందర్,మేకల బాబు సరంపెల్లి రాజిరెడ్డి,చినగారి ఆనందం,చాపర్తి రాజు, చాపర్తి వరుణ్,దౌడు ఉప్పలయ్య,మేకల దయాకర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పగడాల పరామర్శ

## ఆర్థిక సాయం అందజేత



గీసుగొండ నవంబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని 15వ డివిజన్ గొర్రెకుంట గ్రామానికి చెందిన నరేడ్ల ఆగమ్మ,16వ డివిజన్ కీర్తి నగర్ కు చెందిన బాల భద్ర రాజేందర్ ఇటీవల మరణించగా గురువారం మృతుల కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర నాయకులు,పరకాల నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే డా.పగడాల కాళీ ప్రసాద్ రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందచేశారు.ఈ కార్యక్రమంలో 15,16వ డివిజన్ల అధ్యక్షులు లాదెళ్ల ప్రభాకర్,ప్రసన్న రామ్ ప్రసాద్,జిల్లా కౌన్సిల్ మెంబెర్స్ గోదాసి అశ్విన్ కుమార్,బిల్లా రమేష్,గీసుగొండ,సంగెం మండలాల అధ్యక్షులు కొంగర రవి,డి. చెంద్రమౌళి, బిల్లా రమేష్,మల్లికార్జున్,గుండబోయిన రంజిత్,పిల్లల రవీందర్,జిల్లా నాగరాజ్,బైకని వెంకటేష్,కందుల రవి వర్మ,కొట్టే ప్రశాంత్,చంటి తదితరులు పాల్గొన్నారు.



## స్టేడియం లో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి

**నగర మేయర్ గుండు సుధారాణి**

**జేఎన్ఎస్ స్టేడియంలో ఆర్మీ అగ్నివీర్ ర్యాలీ నేపథ్యం పనుల పరిశీలన**

**49 వ డివిజన్ లో వరద ముంపు ప్రాంతాల పరిశీలన**



వరంగల్ టౌన్, నవంబర్ 6, మేజర్ న్యూస్ సూర్య: జే ఎన్ ఎస్ స్టేడియం లో బల్దియా చేపట్టిన పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. గురువారం జే ఎన్ ఎస్ స్టేడియం తో పాటు 49 వ డివిజన్ లలో వరద ప్రభావం తో దెబ్బతిన్న ప్రాంతాలలో మేయర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి సమర్థవంతం గా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా జే ఎన్ ఎస్ స్టేడియం లో సందర్శించిన తరుణం లో మేయర్ మాట్లాడుతూ బల్దియా తరపున స్టేడియం లో ఫ్లోరింగ్ లైటింగ్ గ్రావెల్ పనులను పూర్తి చేయాలని ఆర్మీ అగ్నివీర్ ర్యాలీ ని దృష్టి లో ఉంచుకొని పరిసరాలు శుభ్రం గా ఉండేలా చూడాలని సి ఎం హెచ్ ఓ ను ఆదేశించారు. బల్దియా పరిధి 49 వ డివిజన్ లోని ప్రగతి నగర్ రామ కృష్ణ కాలనీ తార గార్డెన్ ప్రాంతాలు ముంపు కు గురికాకుండా చర్యలు చేపట్టాలని, డివిజన్ లో శాశ్వత ప్రతిపాదికన భవిష్యత్తులో మంపునకు గురికాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందుకోసం నాలా లను నిర్మించడం , ఎప్పటికపుడు డ్రైన్ లలో చెత్త లేకుండా తొలగించడం ర్యాంప్ లను తొలగించడం తో పాటు వరద ప్రభావానికి దెబ్బతిన్న అంతర్గత రోడ్ల కు వెంటనే మరమ్మతులు చేపట్టాలని అన్నారు. వరద ముంపు శాశ్వత పరిష్కారానికి అధికారులు ప్రణాళికలు తయారు చేయాలని మేయర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమం లో కార్పొరేటర్ మానస రాంప్రసాద్ , సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, డి వై ఎస్ ఓ అశోక్ , ఆర్మీ మేజర్ గురుదయాల్ సింగ్ , ఈ ఈ లు రవి కుమార్, మాధవి లత, డి ఈ లు రాజ్ కుమార్, కార్తీక్ రెడ్డి రాగి శ్రీకాంత్, సారంగం సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ ,ఏ ఈ లు విజయ లక్ష్మీ, హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 108 అంబులేన్స్ సేవలు బేష్

**వరంగల్ జిల్లా మేనేజర్ నజీరోద్దీన్**



వర్ధన్నపేట నవంబర్ 6 మేజర్ న్యూస్ సూర్య : 108 అంబులేన్స్ వాహ నం సేవలు సమర్థవం తంగా నిర్వహిస్తున్నా రని 108 ప్రోగ్రాం జిల్లా మేనేజర్ ఎస్కే నజీరోద్దీన్ అన్నారు. గురువారం వర్ధన్నపేట 108 అంబులేన్స్ వాహనాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 108 వాహనంలో మేడిసన్, ఆక్సిజన్ సదుపాయాలు ఎప్పటికపుడు సిద్ధంగా ఉంచాలని అన్నారు. పరికరాలను సమయానికి పరీక్షించాలని సూచిం చారు. ఎమర్జెన్సీ కేసులు వచ్చినప్పుడు త్వరితగతిన స్పందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఎంఈ భరత్ కుమార్, ఈఎంటీ నాగరాజు, పైలట్ ఆజీమ్పాషా, ఉన్నారు.

# సుడిగాలికి ధ్వంసమైన పంటను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**నలబై ఎకరాల మేర పంట నష్టం అయినట్లు అంచనా**

**నేలకొరిగిన వృక్షాలను పరిశీలించిన - జిల్లా కలెక్టర్ -రాహుల్ శర్మ**

పలిమెల నవంబర్ 06, మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలం లెంకలగడ్డ లో సుడిగాలికి ధ్వంసమైన పంటను గురువారం రోజున జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. లెంకలగడ్డ శివారు అటవి ప్రాంతంతో పాటు పంట పొలాలలో మంగళవారం రోజున బారి సుడిగాలి ప్రభావానికి పంటలు సుమారు 30 నుండి 40 ఎకరాలలో పత్తి, మిర్చి పంటలు ధ్వంసం అయ్యా యని తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు ప్రాథమికంగా పంట నష్టాన్ని అంచనా వేసి పూర్తి నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు అందించిన నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామని రైతులకు నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం అటవీ శాఖ అధికారులతో కలిసి నేలకొరిగిన వృక్షాలను పరిశీలించి అటవి ప్రాంతంలో విరిగిన చెట్లను లెక్కించి నివేదిక అందిం చాలని సూచించారు. చెట్లు నేలకొరిగిన చోట నూతన ప్లాంటేషన్ చేపట్టి



అడవుల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి సునీల్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, తహసీల్దార్ సునీల్, ఎంపిడిఓ సాయి పవన్ పాలు శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పత్తి విక్రయాలను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ఎనుమాముల, నవంబర్ 6, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పత్తి క్రయ విక్రయాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం పరిశీలించారు. మార్కెట్ యార్డులో జరుగుతున్న పత్తి లావాదేవిలను, క్రయవిక్రయాలను ప్రత్యక్షంగా చూసిన అనంతరం మార్కెట్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో నేరుగా మాట్లాడారు. పత్తి ధర, మార్కెట్లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసు కున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూ డాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా ఎనుమాముల మార్కెట్ యార్డ్లో పత్తి తడిసిందని ఫిర్యాదులు వచ్చిన దృష్ట్యా, రైతుల నుండి ట్రేడర్లు కొనుగోలు చేసిన పత్తి తడిసిందని, రైతులకు ఎలాంటి నష్టం జరగలేదని అన్నారు. రైతులకు నష్టం కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, పత్తి గింజలు, బళ్ళు వర్షానికి తడవకుండా తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని, తగినంత తార్పాలిన్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మార్కెట్ యార్డ్ అధికారులు, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ అధికారులు సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు. తేమ పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయకూడదని సిసిఐ అధికా రులకు సూచించారు. పత్తి కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవం



తంగా కొనసాగించాలని, రైతులకు న్యాయమైన ధర లభించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వర్షాల కారణంగా తడిసిన పత్తి నాణ్యతను దృష్టిలో ఉంచుకొని రైతుల ప్రయోజనాలను కాపాడే విధంగా సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్యక్షులు రవీందర్ రెడ్డి, మార్కెట్ అంజిత్ రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.





# పటిష్ట కార్యచరణ తో వరద ముంపు నివారణ చర్యలు

### జిల్లా కలెక్టర్ డా.సత్య శారద

### బల్దియా కమిషనర్ తో కలిసి ముంపు ప్రాంతాల్లో సందర్శన

వరంగల్, నవంబర్ 6, మేజర్ న్యూస్ సూర్య: పటిష్ట కార్యచరణ తో వరద ముంపు నివారణ చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ డా.సత్య శారద తెలిపారు. గురువారం వరంగల్ నగరంలోని వరద ముంపు కు ప్రభావితమైన చిన్న వడ్డేపల్లి చెరువు పరిసర ప్రాంతాలు, లక్ష్మి గణపతి కాలనీ, ఎల్బీనగర్ లోని అంబెద్కర్ నగర్, ప్రాంతాలలో జిల్లా కలెక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భవిష్యత్తులో ఇలాంటి ముంపు సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారానికి సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని ఇరిగేషన్, రెవిన్యూ, మునిసిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. స్థానిక డ్రెయినేజీ వ్యవస్థలను సమీక్షించి, నీటి ప్రవాహ మార్గాలను సరిచేసే చర్యలు తక్షణం చేపట్టాలని సూచించారు. కలెక్టర్ ప్రజల సమస్యలను నేరుగా విని, త్వరితగతిన ఉపశమన చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగాల అధికారులను




ఆదేశించారు. కార్యక్రమం లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్ సురేష్ జోషి, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఎం హెచ్ ఓ డా.రాజేష్, ఇరిగేషన్ ఈ ఈ కిరణ్ ,బల్దియా ఈ ఈ సంతోష్ బాబు,డి ఈ హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.





# ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరగాలి

### రైతులకు అండగా ప్రభుత్వం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



స్టేషన్ ఘనపూర్, నవంబర్ 6 మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు ప్రతి రోజు కాలేజ్ కి రావాలని బాగా చదవి కేరిర్ లో సెటిల్ అవ్వాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బేషా షేక్ అన్నారు. గురువారం స్టేషన్ ఘనపూర్ మండలం లో కలెక్టర్ పర్యటించి పలు పరిశీలనలు చేశారు.ముందుగా స్టేషన్ ఘనపూర్ లోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ని సందర్శించి కాలేజీ పరిసరాలను పరిశీలించి కావలిసిన అదనపు వసతుల పైన కాలేజ్ ప్రిన్సిపాల్, లెక్చరర్ లతో చర్చించారు. విద్యార్థుల హాజరు శాతం పెరగాలని దీనిపై న లెక్చరర్ లు దృష్టి పెట్టాలన్నారు.అనంతరం శివుని పల్లె గ్రామం లోని ఐకేపీ ధాన్యం కేంద్రానికి వెళ్లి ఇప్పటివరకు కొనుగోలు అయిన ధాన్యం వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారురిజిస్టర్ లన్ని పక్కాగా నిర్వహించాలని,తేమ శాతం వచ్చిన వెంటనే ధాన్యం కొనుగోలు చేసి ఆన్లైన్ లో ట్యాబ్ నమోదు ప్రక్రియ ను పూర్తి చేసి ట్యాగ్ చేసిన మిల్లకు తరలించాల్లన్నారువర్షాలు తగ్గినందున రైతులు వారి ధాన్యాన్ని ఆరబెట్టుకుని



సిద్ధంగా ఉన్నట్లయితే కాంటాలు వేసి త్వరగా మిల్లులకు పంపాలన్నారు కేంద్రాల నిర్వాహకులు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారు.కార్యక్రమంలో ఆర్డీవో వెంకన్న, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని,తహసీల్దార్, ఇతర మండల, గ్రామ అధికారులు పాల్గొన్నారు.






## సామాజిక సేవలో నేరెళ్ల రామకృష్ణ గౌడ్ కి డాక్టరేట్

### అభినందించిన మండల ప్రజలు



టేకుమట్ల నవంబర్ 06 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాల పల్లి జిల్లా టేకుమట్ల మండలం బూర్నపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల రామకృష్ణ గౌడ్ సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ ను హైదరాబాదులోని ఆర్టీసీ క్రాస్ సిటీ కల్చర్ ఆడిటోరియంలో అందుకున్నారు. రామకృష్ణ గౌడ్ గత రెండు దశాబ్దాల నుంచి వివిధ కుల సంఘాలను ఏకం చేస్తూ, వారి హక్కులను సాధించుకోవడంలో కృషి చేస్తూ, అన్ని సంఘాలను తెలంగాణ ఉద్యమం లో, ఎస్సీ వర్గీకరణలో, బీసీ రిజర్వేషన్ సాధన ఉద్యమంలో కొనే విధంగా మోటివేషన్ చేయడం, వివిధ కారణాలతో అనారోగ్యాల పాలై ఆసుపత్రు లలో చేరిన నిరుపేదలకు మాజీ స్పీకర్, శాసన మండలి ప్రతిపక్ష నేత సరి కొండ మధుసూదనాచారి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్స్ గాని, ఎల్ఓ సిలు గాని ఇప్పించడం, మృతుల కుటుంబాల పరామర్శలకు, శుభాశుభ కార్యక్రమాలకు నాయకులను పిలిపించి ఆ కుటుంబాలకు భరోసాను కల్పించడం, రైతులకు, కార్మికులకు ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించడంతోపాటు, ప్రభుత్వ పథకాల కు దరఖాస్తు చేసుకోవడంలో సహకరించడం, నిత్యం టేకుమట్ల మండలంలో ఏ సమస్య ఉన్న తాను ముందుండి పరిష్కార మార్గం కోసం కృషి చేయడం వంటి సామాజిక కార్యక్రమాలను వివిధ పత్రికల ద్వారా, సామాజిక మధ్యమాల ద్వారా గుర్తించిన ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి సేవ సొసైటీ ఇండియా వ్యవస్థాపకులు చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్ టేకుమట్ల మండలం నుంచి సామాజిక సేవలో రామకృష్ణ గౌడ్ కి గౌరవ డాక్టరేట్ పురస్కారానికి ఎంపిక చేసి, హైదరాబాదులో ముఖ్య అతిథులు డాక్టర్ గూడూరు చెన్నారెడ్డి, డాక్టర్ టీవీ రామకృష్ణ, ఎంఈఓ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ ఫిలిం ప్రొడ్యూసర్ మల్ల రమేష్, శంషాబాద్ ఎంఈఓ డాక్టర్ ఇస్లావత్ కాసన నాయక్ లు స్ఫూర్తి సేవ సమితి ఆధ్వర్యంలో రామకృష్ణ గౌడ్ ని సన్మానించి గౌరవ డాక్టరేట్ ని అందించారు. ఒక మారుమూల ప్రాంతం నుంచి తన సేవలను గుర్తించి తనకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసినస్ఫూర్తి సేవా సమితి కి డాక్టర్ రామకృష్ణ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఏసీబీ వలలో అవినీతి ఏఈవో

### మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో ఘటన

### వివరాలు వెల్లడించిన వరంగల్ ఎసిబి డిఎస్పి సాంబయ్య

మరిపెడ,నవంబర్ 06,మేజర్ న్యూస్(సూర్య):చనిపోయిన రైతుకు ప్రభుత్వం నుంచి అందించే రైతు బీమా మం జూరు కోసం రూ.10వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి ఏఈఓ రెడ్ హ్యాండెడ్గా పట్టుపడ్డాడు. ఈ ఘటన మహబూ బాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో గురువారం జరిగింది. వరంగల్ ఏసీబీ డిఎస్పి సాంబయ్య తెలిపిన వివరాల ప్రకారం.. మరిపెడ మండలంలోని అనే పురం గ్రామానికి చెందిన రైతు బిక్కు అక్టోబర్ 14 వ తేదీన మరణించాడు. దీంతో నామినీగా ఉన్న రైతు కుమారుడు రైతు బీమా కోసం గత నెల 30వ తేదీన అన్ని ధ్రువీకరణ పత్రాలతో మరిపెడ అగ్రికల్చర్ కార్యాలయంలో భీమాకు దరఖాస్తు చేసుకున్నాడు. ఈ క్రమంలోనే అనేపురం క్లస్టర్ ఏఈఓ గాడిపెల్లి సందీప్ సదరు రైతు కుమారుడి వద్ద రూ. 20 వేలు ఇస్తేనే ధ్రువీకరణ పత్రాలు ఆన్లైన్ చేస్తానని డిమాండ్ చేసినట్లు తెలిపారు.అధికారికి డబ్బులు ఇచ్చి పని చేయించుకోవడం ఇష్టం లేని సదర్ దరఖాస్తుదారుడు నేరుగా వరంగల్ లోని ఏసీబీ అధికారులను సంప్రదించి అధికారిని రెడ్ హ్యాండెడ్గా పట్టించడం జరిగింది. గురువారం మరిపెడ మండల కేంద్రంలోని జేజే బార్ అండ్ రెస్టారెంట్ ఎదురుగా దరఖాస్తుదారుల నుంచి రూ.10వేలు తీసుకుంటుండగా పట్టుకున్నట్లు డిఎస్పి వెల్లడించారు.నేరస్తుడిని శుక్రవారం ఉదయం వరంగల్ ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్ చేయడం జరుగుతుందని డిఎస్పీ సాంబయ్య తెలిపారు.ఈ దాడుల్లో ఆయనతోపాటుగా ఇన్స్పెక్టర్లు ఎల్ రాజు,శేఖర్, ఏసీబీసీ సిబ్బంది పాల్గొన్నారు.కాగా మరిపెడలోని నేరస్తుడి బంధు వుల ఇళ్లలో సైతం ఏసీబీ అధికారులు సోదాల నిర్వహించారు.



## పత్తి కొనుగోలు ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ స్నేహ శబరీష్



పరకాల, నవంబర్ 6 మేజర్ న్యూస్ సూర్య: పరకాల లోని ధనలక్ష్మి కాటన్ ఇండస్ట్రీస్ లో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు ప్రక్రియను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు ఎంత పత్తిని కొనుగోలు చేశారని, రైతులు తమ పంట ఉత్పత్తిని విక్రయించేందుకు కపాస్ యాప్ లో నమోదు చేస్తున్నారా అని, తేమశాతం ఎలా పరిశీలిస్తున్నారని, జిన్నింగ్ మిల్ పరిధిలో ఎంత కాటన్ రానుందనే వివరాలను మార్కెటింగ్ అధికారులు, సీసీఐ అధికారులు కలెక్టర్ కు వివరించారు. మూడు రోజుల క్రితం జిన్నింగ్ మిల్లు లో పత్తి కొనుగోలు ప్రారంభమైందని, ఇప్పటివరకు పత్తి కొనుగోలు కేంద్రానికి 13 మంది రైతులు 140 క్వింటాల పత్తిని తీసుకురాగా కొనుగోలు చేసినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. పత్తి కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకువచ్చిన పత్తిని త్వరగా కొనుగోలు చేయాలని, పత్తిని విక్రయించిన రైతులకు త్వరగా డబ్బులు వారి ఖాతాకు జమ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. రైతులు ఎక్కడ ఇబ్బంది పడకుండా ఉండేందుకు కొనుగోలు కేంద్రం వద్ద ఏర్పాట్లను అధికారులు కల్పించాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, సీసీఐ అధికారి ప్రకాష్, పరకాల మార్కెట్ సూపర్వైజర్ వేణుగోపాల్, సంబంధిత శాఖ అధికారులతో పాటు జిన్నింగ్ మిల్లు యాజమాన్యం, రైతులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీ ఎంపిటిసి తోట జనార్ధన్ పరామర్శ



కాటారం, నవంబర్ 06, మేజర్ సూర్య న్యూస్:కాటారం గ్రామపంచాయతీ లోని ఇప్పలగూడెం కు చెందిన దొంగిరి గట్టయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని కాటారం మాజీ ఎంపిటిసి తోట జనార్ధన్ పరామర్శించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తోట జనార్ధన్ వెంట మానేం రాజబాబు, తోట బాపు, గోగు రాజబాబు, గజ్జల శంకర్, తోట సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపు శాశ్వత పరిష్కారానికి పటిష్ట సమగ్ర ప్రణాళికలు రూపొందించండి

**గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి**

**జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలసి**

**ఇరిగేషన్, బల్దియా ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష**

**స్టామ్ వాటర్ డ్రైన్ లతో పాటు అంతర్గత డ్రైన్స్ లను ప్రణాళికలో ప్రతిపాదించాలి**




వరంగల్ టౌన్, నవంబర్ 6, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వరంగల్ మహా నగరాన్ని వరద ముంపు నుండి శాశ్వత పరిష్కారానికి పటిష్ట సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలో వరద ముంపును శాశ్వతంగా పరిష్కరించేందుకు రూపొందిస్తున్న సమగ్ర ప్రణాళికపై గురువారం మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలసి ఇరిగేషన్, బల్దియా ఇంజినీరింగ్ అధికారులతో కలసి మేయర్ సమీక్షించి సమర్థవంతంగా ప్రణాళికను రూపొందించుటకు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నగరంలోకి ప్రధానంగా వరద నీరు ఏయే ఎగువ ప్రాంతాల నుండి వస్తుంది, ఉన్న నాలాలు, వాటి సామర్థ్యం, కచ్చా నాలాలు,గ్రేటర్ వరంగల్ నగర పరిధిలో ఉన్న చెరువులు, ముంపు కాలనీలు, డ్రైన్ లు డక్టులు, ప్రస్తుతం చెరువుల పరిస్థితి, ఆక్రమణలు, నగరం నుండి వరద నీటిని సురక్షితంగా బయటకు పంపేందుకు ఉన్న మార్గాలు, ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో, డ్రైన్ డక్టుల నిర్మాణం, నాలాలు, డ్రైనేజీల విస్తరణ, నిర్మాణ వ్యయం తదితర అంశాలను వివరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వరద నీరు సులువుగా ప్రవహించేందుకు శాశ్వత పరిష్కారం లో భాగం గా స్టామ్ వాటర్ డ్రైన్ లతో పాటు కాలనీలలో మురుగునీరు వెళ్లుటకు అంతర్గత డ్రైన్స్ లను శాశ్వత సమగ్ర ప్రణాళికలో లో పొందుపర్చాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జీ డబ్ల్యూ ఎం సి ఎస్ ఈ సత్యనారాయణ, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఈఈ లు రవి కుమార్, సంతోష్ బాబు, డి ఈ లు రంగారావు రవి, కిరణ్, కార్తీక్ రెడ్డి, రోజా రాణి ,రాజ్ కుమార్ ఇరిగేషన్ అధికారులు ఏ ఈ లు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై రోడ్డెక్కిన ప్రైవేట్ యాజమాన్యాలు

**డిగ్రీ అండ్ పీజీ కాలేజీ వ్యవస్థాపక అధ్యక్షుడు సుందర్ రాజ్ ఆధ్వర్యంలో హనుమకొండలో ఆందోళన**

**హనుమకొండ కలెక్టరేట్ ఎదుట రోడ్డు పై బైఠాయించిన మేనేజ్ మెంట్లు**

**కాలేజీలు నడపలేమని కాలేజీలకు తాళం వేసిన యాజమాన్యాలు**

**వరంగల్ - హైదరాబాద్ ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించిన ప్రైవేట్ కళాశాలలు**

**చదువుల కొనసాగించలేమని ప్రభుత్వానికి ప్రైవేట్ విద్యాసంస్థల అల్టిమేటం**






హనుమకొండ, నవంబర్ 6, మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్, ఉపకార వేతనాల విడుదలలో జాప్యాన్ని నిరసిస్తూ డిగ్రీ అండ్ పీజీ కాలేజీల వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్. సుందర్ రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల యాజమాన్యాలు, కళాశాలలు ఆందోళన నిర్వహించాయి. కళాశాలలకు తాళం వేసి నిరవధిక బంద్ తో వివిధ రూపాల్లో నిరసనను వ్యక్తం చేస్తున్నాయి.తరగతులతోపాటు కళాశాలలు మూసివేసి ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా యాజమాన్యాలు రోడ్డెక్కాయి. హనుమకొండ కలెక్టరేట్ ముందు ప్రభుత్వ తీరును నిరసిస్తూ కళాశాలల యాజమాన్యాలు నిరసనను వ్యక్తం చేశాయి. ప్రభుత్వ తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి కళాశాలలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కళాశాలల అధ్యాపకులకు, సిబ్బందికి వేతనాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్న యాజామాన్యాల దుస్థితి పై ప్రభుత్వం స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసిన కళాశాలల మేనేజ్ మెంట్లు డిగ్రీ అండ్ పీజీ కాలేజీల వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్. సుందర్ రాజ్ యాదవ్ హనుమకొండ కలెక్టర్ కార్యాలయం ముందు రోడ్డు పై బైఠాయించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పస్తులుంటున్న కళాశాలల యాజామాన్యాలు, సిబ్బందిని ఆదోకోవాలని హైదరాబాద్ - వరంగల్ రహదారిపై ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున్న నినాదాలు చేశారు. ప్రవేట్ కళాశాలల ఆందోళనతో కలెక్టరేట్ వద్ద టెన్షన్ వాతావరణం నెలకొంది. నిరసన అనంతరం కలెక్టర్ స్నేహ శబరిష్ ను కలిసి డిగ్రీ అండ్ పీజీ కాలేజెస్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్ సుందర్ రాజ్ యాదవ్ నేతృత్వంలో కళాశాలల యాజమాన్యాలు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్. సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని కళాశాలలు బంద్ పాటిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం మంజూరు చేసే ఫీజు రీయింబర్స్మెంప్స్ ఆధారపడి విద్యార్థులకు ప్రైవేట్ కళాశాలలు ఉచితంగా విద్యా బోధన చేస్తున్నాయని, అయితే అందుకయ్యే ఖర్చులను ఆయా విద్యా సంస్థల యాజమాన్యాలు భరిస్తూ కళాశాలలను నెట్టుకుంటూ వస్తున్నాయన్నారు.బకాయిలు పేరుకు పోవడంతో ఏం చేయాలో అర్థం కాని స్థితిలోకి యాజమాన్యాలు నెట్టివేయబడ్డాయని, ఆత్మహత్యలు చేసుకునే దుస్థితిలోకి తమను ప్రభుత్వం దిగాజారుస్తోందని సుందర్ రాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. రీయింబర్స్మెంట్ విడుదల విషయంలో సర్కార్ జాప్యం చేస్తుండటంతో యాజమాన్యాలు అధ్యాపకుల జీతాలు, భవనాల అద్దెలు, కరెంటు బిల్లులు, యూనివర్సిటీ రుసుంలు, బిల్డింగ్ టాక్స్ చెల్లించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సుందర్ రాజ్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పు చేసి కళాశాలలను నడిపిస్తున్నామని, పాత అప్పులకు వడ్డీలు చెల్లించలేక, కొత్త అప్పులు పుట్టక అధ్యాపకులకు, భవనాల యా జమానులకు సమాధానం చెప్పలేకపోతున్నామని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల విద్యపై ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తుశుద్ధి లేదనిపిస్తోందని, ఆ వర్గాల మద్దతుతో గద్దెనెక్కిన ప్రభుత్వం వారి అభ్యున్నతి పట్ల నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండటం లేదని, దాట వేత ధోరణితో పేద విద్యార్థుల చదువును, కళాశాలల భవిష్యత్ ను గాలికి వదిలేస్తోందని సుందర్ రాజ్ యాదవ్ ఆవేదన చెందారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళనను ఉధ్రుతం చేస్తామని హెచ్చరించా రు. విద్యార్థులకు, విద్యారంగాని సహనం నశిస్తే పరిస్తితి ఎలా ఉంటుందో ప్రభుత్వం రుచి చూడాల్సిన పరిస్తితులను ఉత్పన్నం చేసుకోవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గత కొద్దిరోజులుగా ఉన్నత విద్యాసంస్థలు బంద్ చేసిన ప్రభుత్వానికి చలనం లేదని, బకాయిలు విడుధుల చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన మాట నిలుపుకో లేదని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ హయాం లో కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన స్కాలర్షిప్ పథకాన్ని ఆ ప్రభుత్వమే తుంగలోకి తొక్కుతోందని, పేద విద్యార్థులు చదువుకు దూరం కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సాకులు చెబుతోందని సుందర్ రాజ్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ డిగ్రీపీజీ కాలేజీల అసోసియేషన్ ట్రెజరర్ వేణుమాధవ్, సంజీవ్ రెడ్డి, నారాయణ రెడ్డి, కృష్ణమోహన్, హరేందర్ రెడ్డి, శ్రీనివాస్, డిగ్రీ, పీజీ కాలేజీల యజమానులు,టీచింగ్ స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు క్రమశిక్షణతోనే ఆయా రంగాల్లో రాణించాలి

## క్రీడలు మానసిక శారీరక ప్రశాంతతకు దోహదపడుతాయి: అదనపు కలెక్టర్ మహేందర్ జీ

## ములుగు మండలం జాకారంలో జోనల్ స్థాయి క్రీడలు ప్రారంభం

## ఐదు జిల్లాలు,11 స్కూళ్ల నుంచి పాల్గొన్న 935మంది క్రీడాకారులు






ములుగు, నవంబర్6, మేజర్ న్యూస్ సూర్య : విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, సమాజంలో ఎదగాలంటే డిసిప్లెయిన్ ఎంతో అవసరమని ములుగు జిల్లా అదనపు కలెక్టర్ సీహెచ్.మహేందర్ జీ అన్నారు. క్రీడలు మానసిక, శారీరక ప్రవాంతతకు దోహదపడుతాయని స్పష్టం చేశారు. కాళేశ్వ



రం జోనల్ స్థాయి క్రీడలు ములుగు జిల్లా ములుగు మండలం జాకారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గురువారం ప్రారంభమయ్యాయి. ములుగు, భూపాలపల్లి, పెద్దపల్లి, మంచిర్యాల, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల పరిధిలోని 11 పాఠశాలలకు చెందిన 935మంది ఈ క్రీడల్లో పాల్గొంటుండగా 14, 17, 19ఏళ్ల విభాగాల్లో క్రీడలు నిర్వహిస్తున్నారు. అదనపు కలెక్టర్ తోపాటు క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సూర్య, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, డీఈవో సిద్ధార్థ రెడ్డి, ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లుతో కలిసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడా జ్యోతిని వెలిగించారు. అదనపు కలెక్టర్ మాట్లడుతూ.. ప్రతీ ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. నియమనిబంధనలకు అనుగుణం గానే ఆడుకోవాలని సూచించారు. గెలుపు ఓటములను స్వీకరించాలని, అప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చున్నారు. విద్యార్థులు ముఖ్యంగా చెడు అలవాట్లవైపు వెళ్లొద్దని, డ్రగ్స్ మహమ్మారి జీవతాతను నాశనం చేస్తోందన్నారు. దురలవాట్లతో ఆరోగ్యం క్షీణిస్తుందని, క్రమశిక్షణ అలవాటు చేసుకుంటే సమాజంలో ఎంతో ఎదగవచ్చున్నారు. క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు సూర్య మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరూ చదువుతోపాటు ఏదో ఒక విభాగంలో ప్రత్యేకతను చాటుకోవాలని సూచించారు. క్రీడలను నిర్లక్ష్యం చేయొద్దని, శారీరక, మానసిక ఎదుగుదలకు దోహదపడుతుందన్నారు. ఉన్నత విద్య అభ్యసించడం తోపాటు క్రీడల్లో రాణిస్తూ ఉన్నత కొలువులు సాధించిన వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అన్నింటినీ బ్యాలెన్స్ చేసుకుంటేనే జీవితంలో ఉన్నత స్థానంలో ఉంటామని సూర్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారుల నుంచి గౌరవవందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ వైస్ ప్రెసిడెంట్ పల్లె జైపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, గురుకులాల పీడీలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రతుకంతా ప్రజా సమస్యల కొట్లాటకే అయింది





కమలాపూర్ నవంబర్ 06 మేజర్ న్యూస్ సూర్య : తన బ్రతుకంత ప్రజా సమస్యల పట్ల కొట్లాటకే అయిందని,2002 నుండి ఇప్పటివరకు కొట్లాడు తూనే ఉన్నానని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. గురువారం కమలాపూర్ మండలంలోని శనిగరం, దేశరాజుపల్లె, శంభునిపల్లి, గోపాలపూర్, కమలాపూర్, జమ్మికుంట, మడిపల్లి, శ్రీరాము లపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు ఈటల సమక్షంలో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ కండువా కప్పి ఈటల వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన 25 ఏండ్ల చరిత్ర తెరిచిన పుస్తకంలా మి కళ్ళ ముందు ఉందని మొదటి సారి కమలాపూర్ వచ్చినప్పుడు ఎవరి పెళ్లిళ్లకు నేను హాజరయ్యానో వారికి పుట్టిన పిల్లల పెళ్లిళ్లకు కూడా తాను హజరయ్యానని గుర్తు చేశారు. మూడు తరాల వారితో తనకు విడదీయరాని అనుబంధం ఉందన్నారు. తన 25 ఏండ్ల రాజకీయంలో ఏ ఎన్నికలు జరిగిన 90 శాతం మనమే గెలిచేవారమని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి కక్షగట్టి తనను పార్టీ నుండి బయటకి పంపించిన తరువాత వచ్చిన ఉప ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు సవాల్ గా తీసుకుని మంచి మెజార్టీతో గెలిపించడం జరిగిందన్నారు. ప్రజల మధ్య తన ఆదరణ చూసి ఓర్వలేని తనంతో దుర్మార్గంగా ఈటల రాజేందర్ అనే వాడిని హుజరాబాద్ నియోజకవర్గానికి రాకుండా చేయాలని, మానసికంగా కుమిలిపోయేలా చేయాలని కేసీఆర్ కుట్ర పన్ని తన చేతిలో ఓడిపోయిన వ్యక్తికి పదవి కట్టబెట్టి ఆ పదవి కూడా ఈటల రాజేందర్ కంటే పెద్దది అన్నట్టుగా చూపెట్టి ప్రోటోకాల్ ఇచ్చి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, కళ్యాణ లక్ష్మి చెక్కులు వారి చేతికి ఇచ్చి గెలిచిన ఈటల రాజేందర్ వల్ల ఒక్క చెక్కు రాదని నియోజకవర్గ ప్రజలను మభ్య పెట్టేలా చిల్లర ప్రయత్నం చేశారని మండిపడ్డారు. ఈటల రాజేందర్ అనేవాడిని కష్టపడి గెలిపిస్తే ఇప్పటి వరకు కూడా తట్టెడు మట్టి కూడా తీయలేదని పెద్ద కార్యక్రమం పెట్టి ప్రజలలో తనను పలుచన చేయాలని దిగజారుడు రాజకీయం చేశారని ధ్వజమెత్తారు. 2023 జరిగిన ఎన్నికల్లో హుజురాబాద్ ప్రజలు తనను ఓడిస్తే ప్రజల తీర్పు ను అంగీకరిస్తున్నాను అని అనాడు స్టేట్మెంట్ ఇచ్చామన్నారు. వాళ్ళ లాగా గెలిచిన ఎమ్మెల్యే 2 పూర్తి అయింది కదా ఎక్కడైనా తట్టెడు మట్టి తీశారా అని తాను ఎన్నడు ప్రశ్నించలేదని అన్నారు. చెరపకు రా చెడేవు అన్నట్టుగా వారి పరిస్థితి ఈ రోజు ఎలా ఉందో ప్రజలు ఆలోచించాలన్నారు. హుజురాబాద్ నియోజకవర్గానికి ఈటల దూరం అయ్యాడని కారు కూతలు కూస్తున్నారని అలాంటి వారి మాటలు పట్టించుకోవద్దన్నారు. తీరిక లేకనే ఇక్కడికి తాను రావడం లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి నుండి 4 లక్షల పై చిలుకు మెజార్టీతో అక్కడి ప్రజలు తనను నమ్మి గెలిపించారని ఆ ప్రజల బాగోగులు చూసుకోవాల్సిన బాధ్యత తనపై ఉందని అన్నారు. ఎన్నికల సమయంలో ఆ ప్రజలు ఈటల గెలిస్తే ధర్మం గెలిచినట్టు అని ఇలాంటి వాళ్ళు రాజకీయాల్లో లేకపోతే మాకు దిక్కు ఉండదని గ్రహించి ఈటల రాజేందర్ గెలిస్తే ఒక్క మల్కాజ్గిరి పార్లమెంట్ కే కాపలాగా ఉండడని తెలంగాణ రాష్ట్రానికే కాపలాగా ఉంటాడని అంత పెద్ద మెజార్టీ ఇచ్చి గెలిపించుకున్నారని స్పష్టం చేశారు. పెళ్ళిళ్ళ సమయం వస్తే పెళ్లికి ఆహ్వానించడం కోసం రోజుకు ఒక 200 కాడ్లు వస్తాయన్నారు. నా ఈ 25 ఏండ్ల రాజకీయ జీవితం అంతా పోరాటం తోనే గడిచిందన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో ఉప్పల్ రైల్వే స్టేషన్ అంటే ఢిల్లీకి గజ్జుమనేది అని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో దేశానికి గుణపాఠం నేర్పిన గడ్డ హుజురాబాద్ గడ్డ అని పేర్కొన్నారు. అక్కడొక్కడు అక్కడొక్కడు మోపై ఇంకెక్కడి తెలంగాణ, ఇంకెక్కడి ఉద్యమం అంటూ చిల్లరగా మాట్లాడుతున్నారు. అది ప్రజల కోసం చేసిన ఉద్యమమని అది ఎన్నటికీ ప్రజల గుండెల నుండి చెరిగిపోదునే విషయం ఆ సన్నాసులు గుర్తెరగాలన్నారు. తెలంగాణలో ఎక్కడ ఎన్నికలు జరిగిన దానికి నాయకత్వం వహించిన గడ్డ హుజురాబాద్ గడ్డ అని పేర్కొన్నారు. ఒక్క పైసా కూడా ఎవరిని అడగకుండా ఎక్కడ ఎన్నికలు జరిగిన హుజురాబాద్ గడ్డ నుండి సద్దులు కట్టుకుని ఎన్నికలకు వెళ్లే వారమని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత జరిగిన ఎన్నికల్లో విజయం సాధించి ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత హుజురాబాద్ నియోజకవర్గాన్ని ఎంత అభివృద్ధి చేసుకున్నామో మళ్ళీ చెప్పాల్సిన అవసరం లేదన్నారు. మొన్న కురిసిన భారీ వర్షాలకు పట్టణాలే చెల్లాచెదురైన హుజురాబాద్ మాత్రం చెదిరిపోకుండా అలానే ఉందన్నారు. కమలాపూర్ మండలానికి ఎవరు వచ్చిన ఈ మండలం ఎడ్యుకేషన్ హబ్ అని ఎవరు అనక తప్పదన్నారు. 30 ఏండ్ల ముందుకు ఆలోచించి వందల కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి చేసుకున్నామన్నారు. చాలా మంది ప్రజలు ఈటల రాజేందర్ ను ఎమ్మెల్యేగా ఓడించి తప్పు చేశామని కంటతడి పెట్టుకుంటున్నారని అక్కడ అక్కడ చూస్తున్నానని దానికి ప్రజలు ఒక్కటే చేయాలన్నారు. ఈటల మిద ప్రేమ ఉంటే సర్పంచ్,ఎంపీపీ,జడ్పీటీసీ లను గెలిపించి ఇవ్వండి అని ప్రజలను కోరారు. అధికారంలో లేకపోయినా నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసిన ఘనత ఉందని అందుకు ఉదాహరణ జమ్మికుంట ఫ్లైఓవర్ బ్రిడ్జ్ సాక్షమని అన్నారు.తెలంగాణ ప్రజలకు ఏ కష్టం వచ్చినా కొట్లాడేది ఈ కమలాపూర్ బిడ్డనేనని మర్చిపోవద్దన్నారు. గ్రామాలు వల్లకాడు కాకుండా ఉండాలంటే ఈటల రాజేందర్ నిలబెట్టి అభ్యర్థులను గెలిపించి ఇవ్వాలని ప్రజలను కోరారు. నియోజకవర్గ ప్రజలకు తాను ఎక్కడ అందుబాటులో లేనని అపోహ లేదని కాలేజీలో సీటు అవసరం ఉన్న, ఆసుపత్రిలో వైద్యం అవసరం ఉన్న తన ఇంటి తడుపు తడుతున్నారని పాత పద్ధతిలోనే పనులు చేసి పెడుతున్నానని అన్నారు. ఈటల ఇల్లు ఎవరిని ఏ కులం, ఏ మతం, ఏ పార్టీ, ఏ ప్రాంతం అని అడగదని సాయం కోరి వస్తే సాయం చేయడమే తప్ప తిరిగి పంపిన చరిత్ర లేదని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికల్లో ఎక్కడ గొప్పగా గెలిచిన చరిత్ర లేదని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఓడిపోయిన తర్వాత హుజురాబాద్ పేరు చెప్పితే అసహ్యించుకునే పరిస్థితికి వచ్చిందని ప్రజలు చెప్తున్నారని అలాంటి పరిస్థితిని రానీయకుండా గతంలో మీరు రాష్ట్రంలో ఎక్కడ తిరిగిన ఇంత మంచి కీర్తి పొందారు ఆ కీర్తిని మళ్లీ తిరిగి తీసుకువచ్చే బాధ్యత మీ చేతుల్లోనే ఉందని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులను గెలిపించి ఇవ్వండని అన్ని పనులు చేసి పెట్టే బాధ్యత తనదేనన్నారు. పైసలు ఖర్చు పెట్టే వారికి, డ్రామా కంపెనీల వారికి, ఏ పూటకా పూట మాట్లాడే వారిని గెలిపిస్తే మళ్లీ ఇబ్బందులు తప్పవన్నారు. గ్రామాల వారిగా మండలాల వారీగా కమిటీలు వేసుకొని స్థానిక సంస్థల ఎన్నికల కోసం సమయత్తం కావాలని సూచించారు. తాను ఉన్నప్పుడు దళిత బంధు డబ్బులు వచ్చాయి తప్ప మళ్ళీ ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా రాలేదని గుర్తు చేశారు. నిజంగా దళితుల మీద ప్రేమ ఉంటే పక్కనే ఉన్న నియోజకవర్గాలకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. చైతన్యానికి మారుపేరు హుజురాబాద్ అని ఎవరు బెంగటిల్ల వద్దు అని అయ్యో బాంచన్ అనే పరిస్థితికి దిగజార వద్దని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేగా పనిచేసినప్పుడు ఉద్యోగం పెట్టిస్తానని, డబుల్ బెడ్ రూమ్ ఇప్పిస్తానని ఒక్కరి దగ్గర కూడా తాను చేయి చాప లేదని అలాంటి చరిత్ర ఈటల రాజేందర్ ది కాదని అన్నారు. హుజురాబాద్ గడ్డ ఎప్పటికీ ఈటెల రాజేందర్ దేనని మళ్లీ ఇక్కడికి వస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.




## ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



వరంగల్, నవంబర్ 6, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జిల్లా గోదా ములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం పరిశీలించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వ హించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవ సాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి,ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంల కు సంబం. దించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. తనిఖీలో ఆదనవు కలెక్టర్ సంధ్యా రాణి, తహసీల్దార్ శ్రీకాంత్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

### ధాన్యం కొనుగోలు వేగవంతం గా జరగాలి



జఫర్ గడ్, నవంబర్ 6 మేజర్ న్యూస్ సూర్య:ఇటీవల కురిసిన మెంత తుఫాను వల్ల దెబ్బతిన్న వరి పంటల పరిశీలన లో భాగంగా మండలంలో.టీ. బి . తండా గ్రామంలోని రైతు దర్గయ్య వరి పంట పొలాన్ని కలెక్టర్ క్షేత్ర సందర్శన చేసారు నష్ట తీవ్రత గురించి రైతుల తో మాట్లాడి... పంట నష్ట నమోదు గురించి వ్యవసాయ అధికారులను లను త్వరగా పంట నష్టాన్ని ప్రభుత్వ వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. భారీ వర్షాల వల్ల సాగరం గ్రామ చెరువు నిండి ఇసుక మేటలు వేసిన పొలాలను క్షేత్ర సందర్శించి గ్రామ రైతులతో కూడా మాట్లాడి నష్ట పోయిన పంటల నమోదు పూర్తి చేసి ప్రభుత్వానికి ప్రతిపాదన పంపిస్తామని ధైర్యన్ని అందించారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకన్న, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని,తహసీల్దార్, రాజేష్, మండల ఇతర మండల, గ్రామ అధికారులు పాల్గొన్నారు.



# మహిళా డెయిరీ ఏర్పాటుకు అనుమతుల ప్రక్రియను అధికారులు త్వరగా పూర్తిచేయాలి

### త్వరలో నడికూడ, పరకాలలో బీఎంసీ ఏర్పాటు చేసి పాలు, పాల ఉత్పత్తుల విక్రయాలు

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల, నవంబర్ 6 మేజర్ న్యూస్ సూర్య: పరకాల మహిళా డెయిరీ ఏర్పాటుకు సంబంధించిన అన్ని అనుమతుల ప్రక్రియను అధికారులు త్వరగా పూర్తిచేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి దామెరలో ఏర్పాటు చేస్తున్న పరకాల మహిళా డెయిరీ ఏర్పాటుకు మిగిలిన అనుమతుల ప్రక్రియ, నిర్వహణ, తదితర అంశాలపై డిఆర్డిఓ, సహకార, పశుసంవర్ధక శాఖల అధికారులతో పాటు మహిళా డెయిరీ నిర్వాహకులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. సమీక్షా సమావేశంలో పరకాల మహిళా డెయిరీ ఏర్పాటుకు మిగిలిన అనుమతులు, రిజిస్ట్రేషన్, పశు సంపద, ప్రాథమిక సభ్యత్వాల నమోదు, డెయిరీ నిర్వహణ, తదితర అంశాలను ఎమ్మెల్యే, కలెక్టర్ లు అధికారులు, డెయిరీ నిర్వాహకులతో చర్చించారు. ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మహిళా డెయిరీ కి పూర్తిస్థాయి బైలాస్ ను అధికారులు త్వరగా రూపొందించాలన్నారు. డెయిరీ ఏర్పాటుకు కావాల్సిన మౌలిక వసతులను కల్పించడంపై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో మాట్లాడుతున్నట్లు పేర్కొన్నారు. మహిళా డెయిరీ కి గ్రామాల నుండి పాల సేకరణ మొదలుకొని బ్రాంచ్ మిల్క్ సెంటర్లకు, అక్కడినుండి డెయిరీకి తరలింపు, నిర్వహణకు సంబంధించిన అంశాలపై





ఇప్పటికే సంఘాలలోని సభ్యులకు ములుకనూరు డెయిరీలో శిక్షణ కార్యక్రమా లను ఇప్పించినట్లు తెలిపారు. త్వరలోనే నడికూడ, పరకాల మండలాలలో బ్రాంచ్ మిల్క్ సెంటర్ లను ప్రారంభించి వాటి ద్వారా మహిళా డెయిరీ పాలు, పాల ఉత్పత్తులను విక్రయించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఒక్కో మండలంలో బీఎంసీలను ప్రారంభిస్తూ మహిళా డెయిరీని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రణాళికతో సాగుతున్న ట్లు పేర్కొన్నారు. మధిర కంటే పరకాల మహిళా డెయిరీ ఏర్పాటు, నిర్వహణకు పటిష్టమైన ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. పరకాల మహిళా డెయిరీని అభివృద్ధి బాటలో నడిపించేందుకు దూరదృష్టితో, నిర్దిష్టమైన ప్రణాళికలతో ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు మార్కెట్లో ఉన్న ఇతర డెయిరీల ఉత్పత్తులు ఏవిధంగా విజయవంతంగా సాగుతున్నాయనే అంశాలపై అధ్యయనం కూడా చేసినట్లు పేర్కొన్నారు. సబ్సిడీపై ఎస్సీ ,ఎస్టీ, బీసీ పాడి రైతులకు గేదెలను ఇప్పించేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రెండు రోజుల్లో ప్రస్తుతం సభ్యత్వం ఉన్న 21 మంది ఆధార్ కార్డులు అందజేయాలని, ఫీజుబిలిటీ రిపోర్ట్ త్వరగా అందజేస్తే రిజిస్ట్రేషన్ ప్రక్రియ త్వరగా పూర్తవుతుందన్నారు. డెయిరీ నిర్వహణను సొసైటీ లోని మహిళలే నిర్వహణ బాధ్యతలు చేపడితే బాగుంటుందని, డెయిరీ ఆపరేషన్స్ లో ప్రాసెసింగ్, క్వాలిటీ చెకింగ్, తదితర అంశాలను అనుభవం ఉన్నవారితో ప్రారంభించాలన్నారు. మహిళా డెయిరీ ఏర్పాటు నేపథ్యంలో మూడు వేల యానిమల్స్ కావాల్సి ఉండగా, ఎక్కడ లభిస్తాయనే వివరాలతో కూడిన ప్రతిపాదనలు పశుసంవర్ధక శాఖ అధికారులు రెండు రోజుల్లో అందజేయాలని ఆదేశించారు. సమావేశంలో హనుమకొండ డి ఆర్ డి ఓ మేన శ్రీను, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, సంబంధిత శాఖ అధికారులతో పాటు మహిళా డెయిరీ సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

వెంకటాపూర్(రామప్ప) నవంబర్ 6 మేజర్ న్యూస్ సూర్య : వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో గల ఇందిరా క్రాంతి పథం ఆధ్వర్యంలో వెన్నెల గ్రామైక్య మహిళా సంఘం ద్వారా నడుపుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ.ధాన్యం కొను గోలు కేంద్రాల నిర్వాహ కులు నాణ్యత ప్రమాణాల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని, దళారులు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయవద్దని, ఎప్పటికప్పుడు ట్యాబ్ లో రైతుల వివరాలు నమోదు చేసి మద్దతు ధర,బోనస్ ఎప్పటి కప్పుడు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాప్యం చేసినచో తక్షణమే చర్య తీసుకోకపోవడం జరుగుతుందని ఆదేశించారు. అనంతరం కొనుగోలు కేంద్రంలో ధాన్యం తేమ





శాతం చూసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ పౌర సరఫరాల శాఖ బి.రాం పతి,తహశీల్దార్ గిరిబాబు ఆర్ఐ సుధాకర్,ఏఈఓ డయాన,ఏపీఎం ధర్మేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెన్నోజు సూర్య నారాయణ, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సేద సారంగం,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కట్టెకోళ్ల వెంకటేష్,గ్రామ కమిటి అధ్యక్షుడు కొండ తిరుపతి, మాజీ ఎంపీటిసి బానోత్ భాస్కర్,నక్క సదయ్య, నాయకులు వీరగాని సాంబయ్య, అజ్మీర హరీష్ , తండ రమేష్,అంతటి రాము, ముడిగే రాజ కుమార్,ఎంబటి సదయ్య,సిసిలు శేరిఐలయ్య, సమ్మక్క,వెన్నెల గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు కొత్తపెల్లి శ్రావణి,కొనుగోలు సెంటర్ ఇంచార్జి చిర్ర స్వర్ణ లత,సంఘ రమాదేవి ,కందికొండ అన్న పూర్ణ,బుక్ కీపర్ గుండ్లరమేష్,ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఆరోగ్య పట్ల అవగాహన సదస్సు






వెంకటాపురం నూగూరు నవంబర్ 6 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లావెంకటాపురం మండల కేంద్రంలోని ఆలుబాక ఏదిర గ్రామంలో, కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆయా గ్రామా ల్లో ఉన్నటువంటి150 గర్భిణి స్త్రీలకు, బాలింతలకు, ఆరోగ్య పట్ల అవగాహన కల్పించడం జరిగింది. అలాగే ప్రోటీన్ పౌడర్,పండ్లు ,పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెంకటాపురం ప్రభుత్వ వైద్య అధికారి మొబైల్ డాక్టర్ భాస్కర్ (ఎం సి హెచ్) కాఫెడ్ స్వచ్ఛంధ ఈ డైరెక్టర్ లూర్ధు రాజు హాజరు కావడం జరిగింది. ముందుగా ప్రోటీన్లు మన శరీరానికి అవసరమై నా పోషకాలు అవి శరీరం కణజాలం యొక్క భాగంలో ఒకటి ఇంధన వనరులుగా కూడా బాగా పని చేస్తాయి. యొక్క ప్రోటీన్ లో, కార్బన్ హైడ్రేట్లు, వలే అదే శక్తి సాంద్రతను కలిగి ఉంటాయి. ప్రోటీన్లు , పండ్లు, తీసుకోవటం వలన చాలా ఆరోగ్యంగా ఉంటారని. చెప్పడం జరిగింది. గర్భిణి స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆరోగ్యమైన శిశువు కొరకు అన్ని కలిసిన పౌష్టిక ఆహారము అనగా ఎక్కువ పాలు, పండ్లు, ఆకుకూరలు పప్పు, మాంసము, చాపలు ఎక్కువ తీసుకోవాలని మీరు ముందు మీరు ఆరోగ్యంగా ఉండాలి మీరు ఆరోగ్యంగా ఉంటేనే కడుపులో ఉన్న బిడ్డ ఆరోగ్యం ఉంటదని చెప్పడం జరిగింది. బాలింతలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, త్వరగా కోలుకోవడానికి సరైన విశ్రాంతి తీసుకోవాలని, పోషకాహారం తినాలి శుభ్రత ను పాటించాలి. వ్యక్తిగత పరిశుభ్రత పాటించటం. బిడ్డకు పాలు పట్టేటప్పుడు సరైన జాగ్రత్తను తీసుకోవాలని కుటుంబ సభ్యుల సహాయం కూడా తీసుకోవాలని అలాగే వైద్యుని సూచనలు పాటించాలని చెప్పడం జరిగింది.

కాఫెడ్ సంస్థ డైరెక్టర్ లూర్డు రాజు ఆదేశాల మేరకు ఈ సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. వెంకటాపురం మండలం ఏదిర వైద్య అధికారి పవన్ సూపర్వైజర్ కోటిరెడ్డి కార్యక్రమానికి. వెంకటాపురం మండల కోఆర్డినేటర్ గొంది, హనుమంత్ వెంకటాపురం మండల కోఆర్డినేటర్ గొంది, కామేష్ ,





మండలాల యానినేటర్స్ ప్రశాంత్ . నరేష్.భాస్కర్, అకౌంటెంట్ సుజల, స్వరూప, రమాదేవి, ఉష, ఇందిరా, పద్మ, ఏఎన్ఎం ధనలక్ష్మి కిష్ణవేణీ లక్ష్మీ వెంకటరమణ ఆశా వర్కర్లు బాలింతలు, గర్భిణీ స్త్రీలు పాల్గొనడం జరిగింది.

## రాష్ట్రస్థాయి సీనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు

# కేజీబీవీ విద్యార్థిని శరణ్య ఎంపిక

టేకుమట్ల నవంబర్ 06 మేజర్ న్యూస్ సూర్య : రాష్ట్రస్థాయి సీనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు టేకుమట్ల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థిని ఎన్ శరణ్య ఎంపికైనట్లు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ నాగపురి స్వప్న తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఎస్ఓ స్వప్న మాట్లాడుతూ ఈనెల 2న హనుమకొండ జిల్లా ఎస్ డి ఎల్ సి క్రీడా ప్రాంగణంలో సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆఫ్ హనుమకొండ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి సీనియర్ సాఫ్ట్ బాల్ సెలక్షన్ పోటీల లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాల యం లో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఎన్ శరణ్య సాఫ్ట్ బాల్ ఆటలో అద్భుత ప్రతిభ ప్రదర్శించి, హనుమకొండ జిల్లా తరపున రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించిందని, రాష్ట్రస్థాయి సీనియర్ సాఫ్ట్ బాల్ పోటీలు జగిత్యాల జిల్లాలో నవంబర్ 7 వ తేదీ నుంచి 9వ తేదీ వరకు జరుగుతున్నాయని, అట్టి పోటీలలో టేకుమట్ల కేజీబీవీ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థిని ఎన్ శరణ్య పాల్గొంటుందని ఎస్ ఓ నాగపురి స్వప్న తెలిపారు. ఈ విజయంపై కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ ఎన్ స్వప్న, వ్యాయామ ఉపాధ్యాయురాలు అనిత, విద్యార్థిని తల్లిదండ్రులు శరణ్యను హృదయపూర్వక అభినందించారు.








## ఆ భూమి నాది కాదు డిలీట్ చేయండి

### స్వచ్ఛందంగా తహసీల్దార్ కు దరఖాస్తు అందజేత

### తప్పుగా నమోదైన వారు స్వచ్ఛందంగా ముందుకు రండి

### తహసీల్దార్ కె రవి కుమార్

మల్హార్, నవంబర్ 06 మేజర్ న్యూస్ సూర్య : తన పేరు పైన ధరణి పోర్టల్ లో నమోదు చేయబడిన భూమి తనది కాదు ప్రస్థుతం ఉన్న పోర్టల్ నుండి డిలీట్ చేయాలని మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన తొట రాజేశ్వరరావు గురువారం మండల తహసీల్దార్ కె రవి కుమార్ కు దరఖాస్తు అందజేశారు. ఎడ్లపల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 303/ఏ లో ఉన్న 0–39 గుంటల భూమి తొట రాజేశ్వరరావు కుమారుడు తొట యశ్వంత్ పేరున ధరణిలో తప్పుగ నమోదు అయింది. ఆ భూమి తమది కాదని అట్టి భూమిని డిలీట్ చేయాలని తోట రాజేశ్వరరావు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ధరఖాస్తు అందజేసినట్లు తహసీల్దార్ కె రవి కుమార్ తెలిపారు. తహసీల్దార్ మాట్లాడుతూ రాజేశ్వరరావు సమర్పించిన ధరఖాస్తు పై విచారణ చేసి సర్వే నెంబర్ ను వారి ఖాతా నుండి తొలగిస్తామని తెలిపారు. మండలంలో ఇతరుల భూమి తప్పుగా తమ తమ పేర్లపై నమోదై ఉంటే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. తొట రాజేశ్వరరావు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ధరఖాస్తు అందజేయడం అబినందనీయమని హర్షం వ్యక్తం చేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిపిఓ పాల్గొన్నారు.

# పామ్ ఆయిల్ సాగుపై అవగాహన సదస్సు కార్యక్రమం

## ఆయిల్ ఫాం సాగు విస్తీర్ణం పెంచాలి

వెంకటాపురం నూగూరు నవంబర్ 6 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని(పాత్రపురం , మరికాల, అలుబాక) రైతు వేదికల్లో ఉద్యాన శాఖ మరియు కె. యన్. బయోసైన్సెస్ కంపెనీ ఆధ్వర్యంలో పామ్ ఆయిల్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారించాలని తద్వారా మంచి లాభాలను పొందవచ్చని ఉద్యానశాఖాధికారిణి కె. లావణ్య తెలిపారు. గురువారం మండలంలోని రైతు వేదికల ప్రాంగణంలో ఉద్యాన వన శాఖ, కే ఎన్ బయోసైన్సెస్ ల ఆధ్వర్యంలో మండలంలోని మూడు వ్యవసాయ





క్లస్టర్లకు సంబంధించిన రైతులకు, ధాన్యం కొనుగోలుసెంటర్ ఇన్చార్జులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఆయిల్ ఫాం సాగు విస్తీర్ణం పెంచాలనే ఉద్దేశంతో ఈ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే ఆయిల్ ఫామ్ సాగు విధానం నీటి యాజమాన్యం, ఫర్టిలైజర్ యాజమాన్యం, చీడపీడలు , పామ్ ఆయిల్ సాగుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు తదితరవిషయాల గురించి రైతులకు అవగాహన కల్పించారు, పామ్ ఆయిల్ సాగుపై పలువురు రైతులు వెల్లబుచ్చిన సందేహాలను నివృత్తి చేశారు. అలాగే సాగు విస్తీర్ణాన్ని పెంచాలనే ఉద్దేశ్యంతో ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో



సాగుకు రైతులను ప్రోత్సహించాలన్నారు. సాగు చేయదలచిన రైతులు తమ పట్టాదారు పాసు పుస్తకం, వన్ బి పత్రం, ఆధార్, బ్యాంకు పాస్ బుక్ నకలు, పాస్ ఫోటో లను ఆయిల్ ఫామ్ ఫీల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులు ఆర్.సత్యేంద్ర కుమార్, సాంబశివరావు లతో పాటు వ్యవసాయ శాఖ నుంచి మండల వ్యవసాయ అధికారి నవీన్,ఏఈఓలు శ్యామ్ కుమార్, శ్రీకన్య, స్వామి, మరియు సెర్ప్ ఏ పీ ఎం.అప్పారావు, సి సి సమ్మయ్య పిఏసిఎస్.సిబ్బంది,జి సి సి. ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంచార్జీలు,మండలంలోని రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.





## రాష్ట్రస్థాయి సైక్లింగ్ ఛాంపియన్ షిప్ కు టేకుమట్ల విద్యార్థులు




టేకుమట్ల నవంబర్ 06 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిదిరాల సుధాకర్, ఫిజికల్ డైరెక్టర్ చాగంటి ఆనంద్ తెలిపారు. గురువారం టేకుమట్ల మండల కేంద్రంలో విడుదల చేసిన ఓ ప్రకటనలో టేకుమట్ల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల రాష్ట్రస్థాయి సైక్లింగ్ చాంపియన్షిప్ తో పాటు భూపాలపల్లి లో జరిగిన జిల్లా స్థాయి క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారని, క్రీడలు విద్యార్థులలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, జట్టు భావనను పెంపొందిస్తుందని వారు తెలిపారు. విద్యార్థులు క్రీడల్లో చూపున చురుకుదనం, కృషి, క్రీడా స్ఫూర్తి పట్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిదిరాల సుధాకర్, ఫిజికల్ డైరెక్టర్ చాగంటి ఆనంద్ విద్యార్థులను అభినందించారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## వర్ధన్నపేట ఏసీపి అంబటి నర్సయ్య

వర్ధన్నపేట నవంబర్ 6 మేజర్ న్యూస్ సూర్య : సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని వర్ధన్నపేట ఏసిపి అంబటి నర్సయ్య అన్నారు. గురువారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని పుస్కోస్ పాఠశాలలో విద్యార్థులకు అవగహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏసిపి అంబటి నర్సయ్య మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియాలో తమ వ్యక్తిగత సమాచారం పొందుపరచరదని వివరించారు. సైబర్ నేరాగాళ్లు సోషల్ మీడియాలో పొందుపరిచిన వ్యక్తిగత సమాచారం తీసుకోని తెలిసిన వారిలా మాట్లాడుతూ సైబర్ మోసాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. పర్సనల్ ఫోటోలు సోషల్ మీడియాలో పెట్టడం వలన సైబర్ నేరాలగాలు ఫోటోలను మార్ఫింగ్ చేసి బ్లాక్మేలు పాల్పడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు, యు వత ఎవ్వరు కూడా సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలను, సమాచారాన్ని సోషల్ మీడియాలో పోస్టు చేయవద్దన్నారు. సమాజంలో డ్రగ్స్ నిర్మూనలలో యువత





కీలకమని, మత్తు పదర్థాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ బారినపడి భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల నడవడికను. ప్రవర్తనను గమనిస్తు ఉండాలని సూచించారు. గంజాయి, హెరాయిన్, నార్కోటిక్స్, తదితరాల వల్ల కలిగే నష్టాలపై యువతను చైతన్యవంతం చేయాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం సమాజంలో అతిపెద్ద సమస్యగా మారిందని, ముఖ్యంగా యువత వాటి బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చెడు స్నేహాల వలన మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్న యువత తమ భవిష్యత్తు నాశనం చేసుకోవడంతో కుటుంబం మొత్తం బాధపడాల్సి వస్తుందన్నారు. మాదక ద్రవ్యాల అమ్మకాలు, వినియోగం వంటివి గుర్తిస్తే వెం టనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సాయిబాబు, పాఠశాల ప్రిన్సిపల్ మేరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరలో భక్తుల కోసం

# 30 ఉచిత వైద్య శిబిరాలు

### సమగ్ర ప్రణాళికతో సిద్ధమవుతున్న ఆరోగ్యశాఖ

ములుగు ప్రతినిధి, నవంబర్ 6,మేజర్ న్యూస్ సూర్య : 2026 జనవరిలో జరగనున్న మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సమగ్ర వైద్య సేవలు అందించేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఏర్పాట్లను వేగవంతం చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు తెలిపారు. మేడారంలో గురువారం డీఎంఅండ్ హెచ్ ఓ అధికారులతో కలిసి స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరలో మొత్తం 30 ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు





చేయనున్నట్లు తెలిపారు. వైద్య శిబిరాల నిర్వహణకు కావాల్సిన సిబ్బందిని ఉమ్మడి వరంగల్ జిల్లాల నుండి సమకూర్చుకోవడమే కాకుండా మందులు, వైద్య పరికరాలు, బెడ్స్ మరియు ఇతర అవసరమైన సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. భక్తుల ఆరోగ్య రక్షణకు ముందస్తు చర్యలతో పటిష్ఠ ప్రణాళికను రూపొందిస్తున్నామని, జాతర కాలంలో ఏ పరిస్థితుల్లోనూ సేవల్లో అంతరాయం రాకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్, జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ రణధీర్, డెమో సంపత్, డిపిఎమో సంజీవరావు, హెల్త్ అసిస్టెంట్ తిరుపతయ్య, డిఇఓ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

### రెండవ పంట నష్టపోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

### తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం

### రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య

తాడ్వాయి నవంబర్ 06మేజర్ న్యూస్ సూర్య : సమ్మక్క సారలమ్మల పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని. తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కారం పుల్లయ్య అన్నారు. గురువారం మేడారంలో తుడుం దెబ్బ గ్రామ కమిటీ, మేడారం పంట నష్టపరిహార సాధన సమితి ఆధ్వర్యంలో దుగ్గి చిరంజీవి అధ్యక్షతన ఐటీడీఏ క్యాంప్ ఆఫీసు నుండి ర్యాలీ నిర్వహించి మేడారం గద్దెల ముందు నష్టపరిహారం చెల్లించాలని ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య, ములుగు జిల్లా కార్యదర్శి గొంది రాజేష్ మాట్లాడుతూ మేడారం జాతర సందర్భంగా రెండవ పంట వేసుకోవద్దని అధికారులు ప్రభుత్వం రైతులకు చెబుతున్నారు. నష్టపరిహారం మాత్రం ఇవ్వడం లేదు, పంట నష్టపోయే ప్రతి రైతుకు ప్రతి ఎకరానికి నిర్దిష్టంగా శాశ్వత తరహాలో నష్టపరిహారం ఇవ్వాలని మేడారం జాతరలో శాశ్వత బస్టాండ్ ను ఏర్పాటు చేయాలని, రోడ్డు వెడల్పు కారణంగా నష్టపోతున్న చిరు వ్యాపారులకు న్యాయం చేయాలని,మేడారంలో 24 గంటల వైద్య సదుపాయం అందించాలని జాతర తర్వాత కూడా రద్దీగా ఉండే ప్రాంతాలలో శాశ్వతమైన టాయిలెట్స్ చుట్టుపక్కన ఉన్న గ్రామాలలో కూడా అభివృద్ధి చేయాలని, తాత్కాలికమైన పనులు నాసిరకమైన పనులు కాకుండా శాశ్వతమైన నాణ్యమైన పనులు చేయాలని మేడారం జాతరకు 300 కోట్లు కేటాయించాలని, జాతర తర్వాత పారిశుద్ధ్య పనులు సత్వరతగా చేయాలని అని అన్నారు. ప్రతి సంవత్సరం జాతరకు వందల కోట్ల రూపాయలు కేటాయిస్తున్నప్పటికీ శాశ్వతమైన పనులు మాత్రం చేయకుండా నాసిరకమైన పనులు చేసి కాంట్రాక్టర్లు డబ్బులు సొమ్ము చేసుకోవాలని చూస్తున్నారు.మేడారం తుడుం దెబ్బ గ్రామ కమిటీ అధ్యక్షులు గడిగే సునీల్ కుమార్ మాట్లాడుతూ ఫిఫ్త్





షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతంలో పెస చట్టం అనుమతి లేకుండా ఈ ప్రభుత్వాలు పనులు చేపడుతున్నాయని అవసరం లేని చోట కూడా రోడ్డు అనేది వెడల్పు చేసి చిరు వ్యాపారస్తులకు నష్టం కలిగిస్తున్నారని వాళ్లకు ఉపాధి లేకుండా చేస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్క ఆదివాసి బిడ్డ మన చట్టాల గురించి తెలుసుకొని సమ్మక్క సారలమ్మ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని సమస్యల సాధన కోసం పోరాటం చేయాలని అన్నారు,మేడారంలో అభివృద్ధి పేరుతో ఆదివాసుల అస్తిత్వం దెబ్బతినేలా ఈ ప్రభుత్వాలు చేస్తున్నాయని మండిపడ్డారు. మేడారం పంట నష్టపరిహార సాధన సమితి అధ్యక్షులు ఆలం కృష్ణార్జున్ మాట్లాడుతూ జాతర సందర్భంగా అనేక మంది రైతులు వంట నష్టపోతున్నారని వారికి నిర్దిష్ట పద్ధతిలో శాశ్వత తరహాలో నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. అదేవిధంగా అభివృద్ధి పేరుతో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆ కుటుంబాలకు శాశ్వత తరహాలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.మేడారం చుట్టుపక్కల గ్రామాలలో ఉన్న సమస్యలు పరిష్కరిస్తూ మేడారం జాతర సందర్భంగా వచ్చిన ఆదాయం చుట్టుపక్కల గ్రామాల అభివృద్ధికి కేటాయించాలని సమ్మక్క గద్దెల దగ్గర సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. సమస్యల సాధన నవంబర్ పదో తారీఖున ఏటూర్ నాగారం ఐటీడీ కేంద్రంలో జరుగు ధర్నాను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గొంది రాజేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు జజ్జరి దామోదర్, జిల్లా కమిటీ సభ్యులు అలెం అశోక్, తోలం కృష్ణయ్య, పునెం నాగేష్, కుర్సం చిరంజీవి, మలకం సత్యనారాయణ,మల్లెల మనోహర్ ధర్మసమాజ్ పార్టీ ములుగు ఇన్చార్జి, వట్టం సురేష్ మేడారం తుడుం దెబ్బ గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు, చర్ప చంద్రశేఖర్ పంట నష్టపరిహార సాధన సమితి కార్యదర్శి, చెడం బాబు మేడారం మాజీ సర్పంచ్, ఆలం సమ్మక్క పీర్ల భారతి, గడిగే సుధారాణి తల్లడి గౌరమ్మ సిద్ధ బోయిన సుగుణ చెరుకుల లక్ష్మి కోరం శారద గొంది రమేష్ గొంది సాంబయ్య పీర్ల వినోద్ ప్రధాన కార్యదర్శి తుడుం దెబ్బ గ్రామ కమిటీ, సిద్ధబోయిన ఆనంద్ ఆలం సమ్మారావు గోపాలపురం సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## మేడారంలో ముమ్మారంగా డ్రైనేజీ పనులు

తాడ్వాయి నవంబర్ 06మేజర్ న్యూస్ సూర్య : వచ్చే యేడాది జనవరిలో జరిగే మహా జాతరను పునస్కరించుకొని మండలంలోని రెడ్డిగూడెంలో ఆర్డబ్ల్యూ స్ ఆధ్వర్యంలో సుమారు కోటి రూపాయల నిధులతో డ్రైనేజీ పనులు ముమ్మారంగా చేపడుతున్నారు. శాశ్వతంగా ఉండే విధంగా ప్రజలకు డ్రైనేజీ సమస్య తలెత్తకుండా పనులు చేపడుతున్నారు. జాతర సమయంలో భక్తులు రోడ్లపై నీరు వదిలేయడం వలన రోడ్డు పూర్తిగా బురద మారేది నడవడానికి ఇబ్బంది ఏర్పడేది దానికి చెక్ పెట్టే విధంగా ప్రభుత్వం శాశ్వతంగా ఉండే విధంగా డ్రైనేజీ పనులు చేపడుతున్నారు.ఈ కార్యక్రమంలో ఏఈ రజినీకాంత్, కాంట్రాక్టర్ రజనీకర్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాడిచెర్ల జూనియర్ కాలేజీలో మధ్యాహ్న భోజనం



మల్హార్,నవంబర్ 06 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు ,దాతల సహకారంతో కళాశాల ప్రిన్సిపాల్ విజయదేవి దాతలతో కలిసి విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని గురువారం ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గత సంవత్సరం ఇదేవిధంగా దాతల సహకారంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయడం ద్వారా విద్యార్థుల హాజరు శాతం మెరుగుపడి పబ్లిక్ పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించి తెలంగాణ రాష్ట్రంలో కళాశాల మొదటి స్థానంలో నిలిచిందన్నారు. అదేవిధంగా ఈ సంవత్సరానికిగాను పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులతో ఈ విషయాన్ని చర్చించడం ద్వారా, విద్యార్థుల తల్లిదండ్రులు, దాతలు ముందుకు రావడం వలన ఇది సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

## గంగారం సబ్ స్టేషన్ లో ఆటోమేషన్ ప్రారంభం



కాటారం ,నవంబర్ 06, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలంలోని గంగారం విద్యుత్ సబ్ స్టేషన్ లో ఆర్ టి ఎఫ్ ఎం ఎస్ ప్రక్రియను ట్రాన్స్కో ఎస్ఈ మల్సూర్ నాయక్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రాన్స్ కో ఎస్ఈ మాట్లాడుతూ సబ్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన ఆటోమేషన్ ద్వారా విద్యుత్ సమస్యలను ద్వారాఎప్పటికప్పుడు తెలుసుకోవడంతో పాటు నాణ్యమైన విద్యుత్తును అందించడానికి సిబ్బంది రక్షణకు ఉపయోగపడుతుందని ఎస్ఈ తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ట్రాన్స్కో డిఈ పాపిరెడ్డి, డి ఈ ( ఎమ్మార్టీ పీ ) సదానందం, ఏడీఈలు ప్రశాంత్ రెడ్డి, నాగరాజు, సందీప్ పాటిల్, డివిజన్ లోని పలువురు ఏఈలు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.






## ఏటూరునాగారం అడవుల్లో సీతాకోకచిలుకల సర్వే ప్రారంభం

### పోస్టర్ ఆవిష్కరించిన డీఎఫ్వో

ములుగు, నవంబర్6, మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 6 నుంచి 9వరకు ఏటూరునాగారం వన్యప్రాణుల అభయారణ్యం, పరిసర ప్రాంతాల్లో మొదటి సీతాకోకచిలుకలు, చిమ్మటల సర్వే ప్రారంభమైనట్లు జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ తెలిపారు. గురువారం అందుకు సంబంధించిన పోస్టర్ ను అటవీ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వేలో నాలెడ్జ్ భాగస్వాములుగా ఓరుగల్లు వైల్ లైఫ్ సొసైటీ, వరల్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ సంస్థలు పాల్గొన్నాయన్నారు. భారతదేశంలోని బెంగళూరు, కేరళ, పాట్నా, రాయపూర్, అమరావతి, నాసిక్, పూణే, వరంగల్, చత్తీస్గఢ్, హైదరాబాద్ల నుంచి 33 మంది స్వచ్ఛంద సేవకులు ఈ సర్వేలో పాల్గొంటున్నారన్నారు. అటవీ శాఖ తరపున తనతోపాటు ఏటూరునాగారం అటవీ డివిజనల్ అధికారి ఎస్.రమేష్, ప్రధాన శాస్త్రవేత్త చిత్ర శంకర్, ఒరుగల్లు వైల్ లైఫ్ సొసైటీ అధ్యక్షుడు ఇంద్రం నాగేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి చెల్పూర్ శ్యామ్ సుందర్, పర్యావరణవేత్త రవి బాబు పిట్టల, అటవీ అధికారుల, సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు. సర్వే ప్రధానంగా ఏటూరునాగారం వన్యప్రాణుల అభయారణ్యంలో కొత్త సీతాకోకచిలుకల జాతులను గుర్తించడం, జీవ వైవిధ్య పరిరక్షణకు దోహదం చేస్తుందన్నారు. ప్రజల్లో పర్యావరణ అవగాహన పెంపు, అడవుల ప్రాధాన్యంపై చైతన్యం కల్పించడం, భవిష్యత్ తరాలకు పచ్చని, సుస్థిరమైన జీవన విధానాన్ని అందించడమే లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు.



## జీఎంపీఎస్ 3వ మహాసభ
# జయప్రదం చేయాలి



### ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్రెల కాపరికి 10 లక్షల ఎక్స్గ్రేషియా
### జీఎంపీఎస్ రాష్ట్ర సహా కార్యదర్శి బొల్లం అశోక్

రాయపర్తి, నవంబర్ 6(మేజర్ న్యూస్ సూర్య): ఈ నెల 9న వరంగల్ జిల్లా నర్సంపేట పట్టనం లోని పద్మశాలి ఫంక్షన్ హాల్లో జరిగే గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా మూడో మహాసభలో గొర్రెల,మేకల పెంపకందార్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం సహాయ కార్యదర్శి బొల్లం అశోక్ కోరారు.గురువారం మండల కేంద్రంలో జీఎంపీఎస్ మండల అధ్యక్షుడు చందు మల్లేష్ యాదవ్ ఆద్వర్యంలో జిల్లా మూడవ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొల్లకురుమల సమస్యల పరిష్కరణకై ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని ఆయన అన్నారు, ఎన్నికల్లో గొల్లకురుమలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, వృత్తి రీత్యా గొల్లకురుమలు మూగజీవాల మేపుటకు వెళ్ళినప్పుడు విష పురుగుల వల్ల, వివిధ రూపాల్లో చనిపోతున్నారని, చనిపోయిన గొర్రెల కాపరుల కుటుంబానికి పదిలక్షల రూపాయల పరిహారాన్ని ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను భర్తీ చేసి, మూగజీవాలకు ఎల్లవేళలా వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని, ప్రతి గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.గొల్లకురుమల సమస్యల పరిష్కారానికి వరంగల్ జిల్లా మూడవ మహాసభలో చర్చించి భవిష్యత్తు పోరాటాలకు సిద్ధమవుతామని వివరించారు. ఈ మహాసభ జయప్రదంకై గొల్లకురుమలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, జిల్లా కమిటీ సభ్యులు బోయిని నాగరాజు,పెద్దగొల్ల కసర బోయిన రాజు,రాయపర్తి యాదవ సంఘం అధ్యక్షులు కుంట హనుమంతు,కసరాబోయిన శ్రీను, బండి లింగన్న, చిన్నాన్న ఉప్పలయ్య, చందు సతీష్, కసరబోయిన సారయ్య, నాగరాజు, ఉడత రాజు,కత్తుల వెంకన్న, మోడం వెంకన్న, నాగుల సారయ్య, దండిగ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

### ఏఎంసీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణా రెడ్డి

రాయపర్తి,నవంబర్ 6(మేజర్ న్యూస్ సూర్య): ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకుని ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర పొందాలని వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణా రెడ్డి అన్నారు.గురువారం మండలంలోని జగన్నాథ పల్లి,బాల్ నాయక్ తండ, వేంకటేశ్వర పల్లి, సన్నూరు,మొరిపిరాల, కిష్టాపురం,పోతిరెడ్డి పల్లి,కాట్రపల్లి, బురహన్ పల్లి గ్రామాలలో ఐకేపీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం








కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్ద పీఠ వేస్తుందని అన్నారు .రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన కోనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు.రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని రైతులు అధైర్య పడొద్దు అన్నారు .రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం రవీందర్,మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్, ఉపాధ్యక్షుడు భూక్యా సమ్మయ్య,డైరెక్టర్లు ఎండీ ఖాజా,పుల్లూరి దామోదర్, సీనియర్ నాయకులు నంగునూరి అశోక్,ఎండీ నయీమ్,ఇల్లందుల భగవాన్,పాల్వంచ కోటేశ్వర్, మంద యాకూబ్ రెడ్డి కుందూరు జయపాల్ రెడ్డి రాపాక సోమయ్య మల్యాల నర్సింహ మూర్తి,కాంచన పల్లి వనజ రాణి, చెవ్వ కాశీనాదం,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



నర్సింహుల పేట నవంబర్ 6 సూర్యా మేజర్ న్యూస్. ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్. గురువారం మండల కేంద్రంలోని (కేజీబివి) కస్తూరిభా గాంధీ బాలిక విద్యాలయం, మండల ప్రజా పరిషత్ పాఠశాల,అంగన్వాడీ కేంద్రం, తెలంగాణ మోడల్ స్కూల్‌లను సందర్శించి డైనింగ్ హాల్, టాయిలెట్స్ , స్టడీ రూమ్స్, కిచెన్ షెడ్, స్టోర్ గది, స్టడీ అవర్లో జరుగుతున్న తరగతులను, పరిస రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు,ప్రభుత్వం పిల్లలకు నాణ్యమైన ఆహారంతో పాటు విద్య,ఆరోగ్యాన్ని అందించడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో ప్రతి ఒక విద్యా సంస్థ పక్కాగా డైట్ మెనూ అనుసరించాలని, అత్యాధునిక నూతన పరిజ్ఞానంతో తరగతులు నిర్వహించాలని, ప్రతి విద్యార్థి ని విద్యార్థుల విద్యాసామర్థ్యాలను గమనిస్తూ సబ్జెక్టు వారిగా వారికి అర్థమయ్యే రీతిలో విద్యను అందించాలని సూచించారు. స్టోర్ గదిలో నాణ్యత ప్రమాణాలు ప్రకారం సామాగ్రిని పరిశీలిస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు, భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు వహిస్తూ ప్రిపేర్ చేయాలన్నారు, అంగన్వాడీ కేంద్రంలో చదువుతున్న పిల్లలకు పౌష్టిక ఆహారం అందిస్తూ ఉత్తమ విద్యను పిల్లలకు అర్థమయ్యే విధంగా బోధించాలన్నారు. పిల్లలకు హెల్త్, ఎడ్యుకేషన్, శానిటేషన్,న్యూట్రిషన్ , పక్కాగా అందిస్తూ వారికి అవగాహన కల్పించాలన్నారు, ప్రత్యేక అధికారులు, మండల స్థాయి గ్రామస్థాయి అధికారులు వారి పర్యటనలో భాగంగా ప్రతి విద్యాసంస్థలు సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం, విద్యను సౌకర్యాలను పరిశీలించాలన్నారు. పిల్లలు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల యొక్క హాజరు శాతం పెంచాలని, బయోమెట్రిక్ విధానాన్ని అనుసరించాలన్నారు. తద్వారా సమయానికి పిల్లలకు విద్య అందించుటకు దోహదపడుతుందన్నారు. షెడ్యూలు ప్రకారం పిల్లల యొక్క ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ రమేష్ బాబు, ఎస్ఐ మాలోత్ సురేష్ సంబంధిత విద్యా సంస్థల అధికారులు సిబ్బంది ఉన్నారు.





# తుఫానుతో దెబ్బ తిన్న పంటల పరిశీలన

## - ప్రభుత్వం తక్షణమే రైతులకు అండగా నిలబడాలి
## - అఖిల భారత రైతు కూలి సంఘం డిమాండ్

నర్సింహుల పేట నవంబర్ 6 సూర్యా మేజర్ న్యూస్.తుఫాను ఉద్రిక్తతలతో రైతుల పంటలు దెబ్బ తిన్న సందర్భంగా, అఖిల భారత రైతు కూలి సంఘం తొర్రూరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని బొజ్జనపేట గ్రామంలో ప్రభావిత పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా తొర్రూరు డివిజన్ అధ్యక్షులు చిర్రాయకన్న మాట్లాడుతూ, రైతులు పండించిన అన్ని రకాల పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, వాటికి గిట్టుబాటు ధర (ఎంఎస్‌పి కనీస మద్దతు ధర) అందించాలని, ఫసల్ బీమా పథకాన్ని (పంట బీమా పథకం) వెంటనే వర్తింపర్చాలని డిమాండ్ చేశారు.తుఫాను ఫలితంగా రైతులు ఎదుర్కొంటున్న నష్టాలు తీవ్రమైనవి. ప్రభుత్వం తక్షణమే పంట నష్టాన్ని అంచనా వేసి, రైతులను అన్ని విధాలా ఆదుకోవాలి. ఈ నష్టాలు రైతుల జీవనోపాధికి ముప్పుగా మారకుండా, సమగ్ర సహాయ పాఠకాలు అమలు చేయాలని సంఘం పిలుపునిచ్చారు. ఈ డిమాండ్లు తీర్చకపోతే, రైతులు మరింత తీవ్రమైన పోరాటాలకు సిద్ధమవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఉమ్మడి నర్సింహులపేట అధ్యక్షులు. చిమ్ముల కమలాకర్, నాగేల్లి శీను, నాగేల్లి రామచంద్ర, వెంకన్న, దుర్గమ్మ, విజయ, రామతార,సోమక్క, రైతులు పాల్గొన్నారు.



# తనభూమిలోని గోడని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**- ఎడెల్లి రమేష్**



నెల్లికుదురు నవంబర్6 మేజర్ న్యూస్(సూర్య): మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలోని తన భూమి చుట్టూ ఉన్న ప్రహరీ గోడను కూల్చివేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎడేల్లి రమేష్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోనితాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ నరేష్ కి తనకున్యాయంచేయాలంటూ రమేష్ వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఇందిరా గాంధీ ప్రభుత్వంలో 1864 చట్టం ప్రకారం1982 83 సంవత్సరంలో గ్రామంలోని ఎస్సీ, బీసీలకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేశారని,అలాంటి భూమిలో బీసీలు ఇప్పటివరకు ఎలాంటి నిర్మాణాలు చేయలేదని ఎస్సీలు ఇండ్లు కట్టుకోగా అందులో ముగ్గురి భూమిని నేను కొనుగోలు చేసి సుమారు నాలుగు లక్షల వ్యయంతో ప్రహరీ గోడ నిర్మించానని అన్నారు.నేను లేని సమయంలో నా స్థలంచుట్టూఉన్నటువంటి ప్రహరీ గోడలు జెసిబి సహాయంతో 12 మంది వ్యక్తులు దౌర్జన్యంగా బుధవారం ఉదయం సుమారు 10 గంటల 30 నిమిషాల సమయంలో కూల్చివేసారని అన్నారు.నిరుపేద కుటుంబానికి చెందిన నాకు ఇంత పెద్ద నష్టాన్ని చేసిన వారిపైఅధికారులు చట్టరీత్య చర్యలు తీసుకొని,తనకు న్యాయం చేయాలని కోరారు.వినతి పత్రం ఇచ్చిన వారి వెంటపీ ఎస్పిఎస్ డైరెక్టర్ జెల్లసోమయ్య,మాజీ సర్పంచ్ అశోద బుచ్చి రాములు,జెల్లనడిపి సోమయ్య, చింతకుంట్ల ఉప్పలయ్య, ఎర్రుపలరాములు, యాకయ్య,కారం ప్రశాంత్,అశోదవెంకన్న,జెల్ల అశోక్, ఏర్పుల ప్రభాకర్, ఎడెల్లి వెంకన్న, శ్రీను,జెల్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



నర్సింహులపేట నవంబర్ 6 సూర్యా మేజర్ న్యూస్. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కాంగ్రెస్ పార్టీ నాయకులు. గురువారం మండలంలోని బొజ్జన్న పేట గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఉప సభ పతి రామచందర్ నాయక్ కృషీ మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ సూచనతో గ్రామ పార్టీ అధ్యక్షులు గాడి పెల్లి శ్రీను మరియు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బేతమల్ల సుగుణమ్మకు 32500 రూపాయల మరియు మెరుగు మహేష్37000 రూపాయల, కందుల జైపాల్ రెడ్డి కి 50 000 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బేతమల్ల శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బేతమల్ల ఉప్పలయ్య, కందుల భూపాల్ రెడ్డి,సినియర్ నాయకులు సిలువేరు రాములు ముఖ్య కార్యకర్తలు పాలుగోన్నారు.

# గ్రామాల్లో పారిశుధ్యంపై దృష్టి సారించాలి


- ప్రతి వార్డు పరిశుభ్రంగా ఉండాలి
- డిఎల్‌పిఓ పుల్లారావు





దంతాలపల్లి, నవంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య): ప్రతి ఊరు ప్రతి వాడు పరిశుభ్రంగా ఉండేలా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని డి ఎల్ పి ఓ పుల్లారావు అన్నారు. గురువారం మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామపంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. కార్యాలయంలోని పలు రికార్డులను,పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి వార్డు పరిశుభ్రంగా ఉండేలా పారిశుధ్య సిబ్బందితో పరిసరాలను శుభ్రం చేపించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. త్రాగునీరు విషయంలో క్లోరినేషన్ చేపించి,పైప్ లైన్ లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతులు చేపించాలన్నారు.తుఫాన్ ప్రభావంతో వర్షం నీరు నిల్వ ఉండి దోమలు విజృంభించి అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున గ్రామాల్లో పారిశుద్ధ సిబ్బంది ఎప్పటికప్పుడు పనులు చేపట్టాలని, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఎంపీఓ అప్సర్ పాషా, పంచాయతీ కార్యదర్శి సృజన,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కంబాలపల్లి సబ్ స్టేషన్ పరిధిలో నేడు కరెంట్ కట్



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 6.నేడు బయ్యారం మండలం కంబాలపల్లి సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉ.10 నుంచి సా.4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్లు ఏఈ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. కంబాలపల్లి సబ్ స్టేషన్ మరమ్మాత్తులు, గ్రామాల్లో విద్యుత్ తీగల మరమ్మతులు,నూతన పోల్స్ వేయడం వంటి పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. కంబాలపల్లి సబ్ స్టేషన్ పరిధిలో గ్రామాల్లో గల విద్యుత్ వినియోగదారులు, ప్రజలు సహకరించాలని వారు కోరారు.

# ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

## సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

మహబూబాబాద్ నవంబర్ 6 మేజర్ న్యూస్(సూర్య): కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మికులు, కర్షకులు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు.ఈ నెల 26న సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో జరిగే ప్రదర్శనలను విజయవంతం చేయాలని కోరారు.గురువారం జిల్లా సీఐటీయూ ఆఫీసు బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం లేబర్ కోడ్ లు తెచ్చి శ్రమదోపిడికి పాల్పడుతుందని,రైతులకు గిట్టుబాటు ధరలు చెల్లించకుండా రైతాంగాన్ని మోసం చేస్తుందని,ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచి బడ్జెట్ లో నిధులు తగ్గించారని విమర్శించారు.కార్మికలకు కనీస వేతనాలు, సౌకర్యాలు అమలు చేయాలని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని,ఉపాధి హామీ పనిదినాలు పెంచాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండాబిజేపి ప్రభుత్వం మతోన్మాద శక్తులకు, బడా కార్పొరేట్ సంస్థల యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరి స్తున్నదని విమర్శించారు.శ్రామిక వర్గ వ్యతిరేక విధానాలపై రానున్న కాలంలో మరిన్ని ఐక్య పోరాటాలకు కార్మికులు, కర్షకులు సిద్ధం కావాలని కోరారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ లను దోడ్డిదారిన అమలు పరిచేందుకు నూతనంగా శ్రమశక్తి నీతి 2025 పేరుతో లేబర్ పాలసీ ప్రకటించిందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వ లేబర్ పాలసీ – కార్మిక వర్గంపై ప్రభావం అనే అంశంపై శుక్రవారం జిల్లా కేంద్రంలోని జగన్నాథం భవనంలో సెమినార్ జరుగుతుందని తెలిపారు. ఈ సెమినార్ లో సిఐటియు జాతీయ కోశాధికారి యం సాయిబాబు పాల్గొంటారని, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు,రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి, జిల్లా ఆఫీసు బేరర్స్ కందునూరి శ్రీనివాస్, సమ్మెట రాజమౌళి,దుండి వీరన్న, కుమ్మరికుంట్ల నాగన్న,మల్లయ్య, మౌనిక, స్నేహబిందు,ఏసుమళ్ళ సంపూర్ణ పాల్గొన్నారు.




# బాధిత కుటుంబానికి దుండి బ్రదర్స్ అండ

- కుటుంబానికి క్వింటా బియ్యం అందజేత
- శ్రీ.శే. దుండి వీరస్వామి జ్ఞాపకార్థం అనేక సేవా కార్యక్రమాలు
- ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రచార కార్యదర్శి దుండి వెంకటేశ్వర్లు







దంతాలపల్లి, నవంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని నిదానపురం గ్రామానికి చెందిన నిరుపేద మల్లెపాక వెంకటనర్సమ్మ ఇటీవల మృతిచెందగా బాధితకుటుంబాన్ని గురువారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రచార కార్యదర్శి దుండి వెంకటేశ్వర్లు పరామర్శించారు. కుటుంబసభ్యులను ఓదార్చి ప్రఘాడ సానుభూతిని తెలిపారు.అనంతరం క్వింటా సన్న బియ్యాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సోదరుడైన సైదులుతో కలసి తన తండ్రిగారైన క్రి .శే వీరస్వామి జ్ఞాపకార్థంగా ఇప్పటివరకు 584 మందికి బియ్యం,ఆర్థిక సాయాన్ని అందించామని,నిదానపురం గ్రామమే కాకుండా చుట్టుపక్కల గ్రామాల్లో నిరుపేద కుటుంబాలకు సంబంధించిన వారు చనిపోయినప్పుడు వారి కుటుంబాలకు తమ వంతు సహాయంగా ప్రతి ఒక్కరికి ఒక క్వింటా చొప్పున బియ్యాన్ని ఇస్తున్నామని, వృద్ధులకు దుప్పట్లు,పండ్లను పంపిణీ చేశామని,రాబోవు రోజుల్లో ఇంకా అనేక సేవా కార్యక్రమాలను చేపడతామని తెలిపారు.కార్యక్రమంలో మల్లెపాక వెంకటమ్మ కుమారుడు నాగేష్,ముదిరాజ్ సంఘం సారకోల పెద్దమనిషి కాగు పెంటయ్య,మల్లెపాక మల్లయ్య,కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి యాసాని నరేష్, తప్పట్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నిధులతో పాఠశాల ప్రహరీ గోడ శంకుస్థాపన

గూడూరు నవంబర్ 6 మేజర్ న్యూస్( సూర్య) :మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం చిన్న ఎల్లాపురం గ్రామ పాఠశాల జిపిఎస్ టిడబ్ల్యూ పాఠశాలకు ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ నిధులతో గురువారం నాడు ప్రహరీ గోడ శంకుస్థాపన చేయడం జరిగింది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోతు నరసింహ నాయక్ మాట్లాడుతూ ఆ పాఠశాలకు చుట్టూ ప్రమాదకరంగా ప్రమాదకరంగా పంట పండించడానికి కాలువలు,బావులు రైతుల రైతులు నిర్మించుకున్నారు. కరెంట్ ట్రాన్స్ఫార్మర్ పాఠశాల ప్రహరీలోని ఉన్నందున పాఠశాలలో చదువుకున్నటువంటి విద్యార్థులకు హాని తలపట్టే అవకాశం ఉంట్టుంది కాబట్టి అత్యవసరంగా ఎమ్మెల్యే కోట నుండి నిధులు మంజూరు చేయడం జరిగిందనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోతు నరసింహ తెలిపారు. పాఠశాల అభివృద్ధికై ప్రధాన ఉపాధ్యాయుల అహర్నిశలు



కష్టపడుతున్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గుగులోతు నరసింహ స్కూల్ ఎడ్యుకేషన్ ఏ ఈ శ్రీ రాజ్ కుమార్,గ్రామ పెద్దలు నల్లగొండ ప్రభాకర్ ఆవుల కుమారస్వామి,మాజీ సర్పంచ్ బాలునాయక్, వెంకట్రాం, లక్కం యాకయ్య,వడ్లకొండ యాకయ్య గుగులోతుబాలు, రవి,కాంట్రాక్ట్ రాజంపల్లి మాజీ సర్పంచ్ చరణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# బిసిలను రాజకీయ వెట్టిచాకిరి నుండి విముక్తి కల్పించాలి

## బిసి జేఏసీ చైర్మన్ గుండగాని వేణు

మహబూబాబాద్ నవంబర్ 6 మేజర్ న్యూస్(సూర్య): కేంద్ర ప్రభుత్వం బిసిలకు 42శాతం రిజర్వేషన్ ను పార్లమెంటు లో ఆమోదించి, రాష్ట్రపతి తో ఆమోదింపజేసి రాజ్యాంగంలో తోమ్మిదొ షెడ్యూల్ లో చేర్చి బిసిలకు రాజకీయ వెట్టిచాకిరి నుండి విముక్తి కల్పించాలని బిసి జేఏసీ చైర్మన్ గుండగాని వేణు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం జిల్లా కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం దగ్గర బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల, ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ సాధనకై మౌన దీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు స్వాతంత్రం సిద్ధించిన నాడి నుండి నేటి వరకు అన్యాయమే జరుగుతుందని,కేవలం బీసీలు అన్ని పార్టీల జెండాలు మోసేవారిగా జిందాబాదులు కొట్టే వారిగానే మిగిలిపోయారని, బీసీలను వెట్టిచాకిరికి వాడుకుంటూ కొందరు మాత్రమే అందలానికి ఎక్కి అధికారాన్ని అనుభవిస్తూ బీసీ ప్రజలకు రాజ్యాధికారంలో తగిన వాటా దక్కనివ్వడం లేదని ఆవేదన వ్యక్తం




చేశారు.ఇకనైనా బీసీలకు రాజ్యాధికారంలో ఎవరి వాటా వారికి దక్కాల్సిందేనని,రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 42 రిజర్వేషన్లకు చట్టసభల్లో చట్టం చేసి పంపించినా కూడా కేంద్ర ప్రభుత్వం దాని ఆమోదానికి సుముఖంగా లేకపోవడం దాన్ని రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చకుండా దాగుడుమూతలాడడం సరికాదని అన్నారు.నవంబర్ 20 నుంచి జరగనున్న పార్లమెంటు సమావేశాలలో 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించినటువంటి చట్టాన్ని పార్లమెంటు లో ఆమోదింపజేయని కోరారు.రాజ్యాంగంలో ఈ బీసీ జేఏసీ ఉద్యమం బీసీలు రాజ్యాధికారంలోకి వచ్చేవరకు విశ్రమించేది లేదని, మా హక్కులను మేము ఉద్యమం ద్వారా సాధించుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు గండి వీరేందర్ గౌడ్, ముంజాల రాజేందర్ గౌడ్,చందా గోపి,చెన్నూరి విజయలక్ష్మి,పెండ్యాల రాందాస్,పెద్ది వెంకన్న, మారాగని రాజు, బొమ్మకంటి వెంకట్,శ్రీనివాస్, బూడిగే భద్రసేన గౌడ్, అల్లి దుర్గేష్ ముదిరాజ్, గడిపేలి చరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్స్ ,సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించిన పోలీసులు

తరిగొప్పుల నవంబర్ 6 మేజర్ న్యూస్ సూర్య : బెట్టింగ్స్ యాప్స్ మరియు సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పోలీస్ సిబ్బంది సూచించారు గురువారం రోజున మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద బెట్టింగ్స్ యాప్స్ వల్ల జరుగుతున్న మోసాలు దానివల్ల ప్రాణాలు కోల్పోతున్న యువత అనే విషయాలను మండల ప్రజలకు అవగాహన కల్పించారు,సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి మోసాలు జరిగినప్పుడు భయపడకుండా సంబంధిత టోల్ ఫ్రీ నెంబర్ కు లేదా పోలీసుల దృష్టికి తీసుకు వెళ్లాలని వారు సూచించారు దీనివల్ల వెంటనే సైబర్ నేరాలు చేసి న వ్యక్తులను తొందరగా పట్టుకునేందుకు వీలు ఉంటుందని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రాజయ్య పాల్గొన్నారు.




# స్కాటింగ్‌తో ఉత్తమ పౌరులుగా ఎదుగుతారు

## – జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణామూర్తి



కేసముద్రం,నవంబర్ 6: మహబూబాబాద్ జిల్లా విద్యాధికారి దక్షిణామూర్తి ని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వట్నాల సత్యనారాయణ గురు వారం మర్యాద పూర్వకంగా కలిసి జిల్లాలో స్కౌటింగ్ విస్తరణకు అవసరమైన పనుల కోసం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి దక్షిణామూర్తి మాట్లాడుతూ స్కౌటింగ్ విస్తరణకు అవసరమైన అన్ని రకాల సమావేశాలకు, ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం కోసం పరిశీలన చేసి అనుమతులు ఇస్తానని తెలియజేస్తూ పాఠశాల ల్లో స్కౌటింగ్ యూనిట్ ఏర్పాటు చేయడం వలన విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని తెలిపారు.ఈ కార్యక్రమం లో మందుల శ్రీరాములు పాల్గొన్నారు.

# ట్రస్మా ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా పోటీలు



కేసముద్రం,నవంబర్ 6: నవంబర్ 14 బాలల దినోత్సవాన్ని పురస్క రించుకొని ట్రస్మా ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహిస్తు న్నట్లు ట్రస్మా జిల్లా అధ్యక్షుడు చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని సెయింట్ జాన్ హైస్కూల్లో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ క్రీడా పోటీలకు కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.జిల్లా స్థాయిలో ఈనెల 8, 9 తేదీలలో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో ట్రస్మా జోన్ అధ్యక్షులు జోగు డాంగయ్య, ట్రస్మా బాధ్యులు గంజి వీరేందర్ రెడ్డి, చిన్నాల కట్టయ్య, శ్రవణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అవుట్సోర్సింగ్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షుని సమక్షంలో యూనియన్ గౌరవ అధ్యక్షుడు మల్లిగారి రాజు





జనగామ టౌన్ నవంబర్ 6మేజర్ న్యూస్ సూర్య జనగామ మున్సిపల్ అవుట్సోర్సింగ్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షుని సమక్షంలో యూనియన్ గౌరవ అధ్యక్షుడు గా మన దళిత ముద్దుబిడ్డ మల్లిగారి రాజు ని ఎన్నుకోవడం జరిగింది ఈకార్యక్రమంలో డ్రైవర్ యూనియన్ ప్రెసిడెంట్ మునిగే రవి ప్రధాన కార్యదర్శి మసి రాజు మీడియా కన్వీనర్ పెద్దగల సుధాకర్ ఉపాధ్యక్షులు కర్నూరి నాగరాజు కోశాధికారి బొట్ల నాగరాజు సీనియర్ డ్రైవర్స్ సొనబోయిన ఆంజనేయులు గిరబోయిన రమేష్ తిప్పారపు రవి డ్రైవర్లు అందరూ పాల్గొనడం జరిగింది అదేవిధంగా ఈ కార్యక్రమంలో వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ మిద్యపాక రాజు ప్రధాన కార్యదర్శి గడిపే ప్రవీణ్ కుమార్ మహిళా అధ్యక్షురాలు గుర్రపు లక్ష్మి సీనియర్ నాయకులు వాతల యాదగిరి కొయ్యడ వెంకటస్వామి కార్మికులందరూ పాల్గొనడం జరిగింది

# శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



కాజీపేట నవంబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య) : హన్మకొండ జిల్లా లోని కేశవ నగర్ సమీపాన క్యాతంపల్లి గ్రామంలో తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడా లేనివిధంగా ఏకైక నవనాగ క్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన శ్రీ నవనాగ సుబ్రమణ్యేశ్వర స్వామి దేవస్థానంలో నవంబర్ 26 బుధవారం రోజున సుబ్రమణ్యం షష్టి సందర్భంగా సుబ్రహ్మణ్య స్వామికి కళ్యాణ మహోత్సవం నిర్వహించబడును. ఈ కళ్యాణ మహోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి నీ ఆహ్వానించడమైనది. దీనికి సంబంధించిన పాంప్లెంట్ మరియు గోడ ప్రచురణను ఎమ్మెల్యే చేతులమీదుగా ఆవిష్కరింపజేసి. శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమ ణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఆలయ వ్యవస్థాపకులు గంట పవన్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు జ్ఞానేశ్వర్ సమక్షంలో నిర్వహించబడును. ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ, ఎనిమిది గంటలకు ఘంటాభిషేకం, 9 గంటలకు లక్ష పుష్పార్చన, 10 గంటలకు గృహ దోషానికి–సర్ప దోషానికి ప్రత్యేక పరిహారంగా ఆశ్లేష బలి కార్యక్రమం నిర్వహించబడును. పూజాది కార్యక్రమాలు అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించబడును. అదే రోజు సాయంత్రం దేవాలయం ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు, శ్రీవల్లి దేవ సేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం వైభవోపోపేతంగా నిర్వహించబడును అని ఈ కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి క్లుప్తంగా వివరించి, దేవాలయానికి వెళ్ళు మార్గం మట్టి మార్గం కనుక, మొందా తుఫాన్ కారణంగా పూర్తిగా నడవలేని స్థితిలో ఉంది. గనుక, సుబ్రహ్మణ్య షష్టి వరకు తాత్కాలిక రోడ్డు వేయించి తదుపరి పక్కా రోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యేను కోరడమైనది. ఈ కార్యక్రమానికి ఆలయ చైర్మన్ గంట పవన్ శర్మ, వేద పండితులు జ్ఞానేశ్వర్, క్యాటంపల్లి మాజీ సర్పంచ్ విప్లవ రెడ్డి, తెలంగాణ అమరేందర్ రెడ్డి, కేశవ్ నగర్ మాజీ సర్పంచ్ రవికుమార్, నర్సింగరావు పల్లి మాజీ ఉపసర్పంచ్ రాజు, సుబ్బారెడ్డి, సుమన్ తదితరులు హాజరయ్యారు.

## చెకుముకి పోస్టర్ ఆవిష్కరణ




తరిగొప్పుల నవంబర్ 6 మేజర్ న్యూస్ సూర్య : పాఠశాల విద్యార్థులలో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించేందుకు జానవిజ్ఞాన వేదిక జెవివి ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ను నిర్వహిస్తున్నట్లు తరిగొప్పుల మండల విద్యాధికారి నెల్లుట్ల జానకీ అన్నారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి గురువారం రోజున మండల కేంద్రంలోని జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాల ఆవరణంలో పోస్టర్ ను ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ ఇట్టి అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని అందుకు కృషి చేస్తున్న జనవిజ్ఞాన కేంద్రం జెవివినిఅభినందించారు ఈ కార్యక్రమంలో జెవివి మండల కన్వీనర్ ఆవుల అమర్నాథ్ ప్రధానోపాధ్యాయురాలు పాలెపు విజయ ఉపాధ్యాయులు ఎండి యూసఫ్ పాషా దొంతుల శ్రీనివాస్ నాగవెల్లి అనిత కవిత కుమారస్వామి సంధ్య వసంత్ నాయక్ నాగార్జున ఉమా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీసీ యువజన సంఘం అధ్యక్షులుగా గంధసిరి బిక్షపతి



కమలాపూర్ నవంబర్ 06 మేజర్ న్యూస్ సూర్య : హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన గంధసిరి బిక్షపతి ముదిరాజ్ ని బీసీ యువజన సంఘం కమలాపూర్ మండల అధ్యక్షులుగా నియమిస్తూ గురువారం బిక్షపతికి నియమక పత్రాన్ని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అందజేశారు. బీసీ యువజన సంఘాన్ని గ్రామీణ ప్రాంతాల్లో కమిటీలు వేస్తూ బలోపేతం చేయాలని సూచించారు. ఈ సందర్బంగా గంధసిరి బిక్షపతి ముదిరాజ్ మాట్లాడుతూ గత 3 సంవత్సరాల నుండి ముదిరాజ్ కుల సంఘం లో చేస్తున్న సేవలను గుర్తించి బాధ్యతలు ఇచ్చినందుకు బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కృష్ణ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా వైస్ చైర్మన్ బోనగాని యాదగిరి గౌడ్, బీసీ యువజన సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు గొట్టే మహేందర్ ప్రత్యేక కృతజ్ఞతలు చేశారు. కమలాపూర్ మండలంలో బీసీ కులాలను ఐక్యం చేసి మండలంలో బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తానన్నారు.

## ధరణి ద్వారా రైతులకు ఏర్పడిన సమస్యలను పరిష్కరించాలి




కేసముద్రం,నవంబర్ 6: కేసముద్రం మండలం, బెరువాడ గ్రామంలో గురువారం పలువురు రైతులతో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎంసీపీఐయు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ గత 80 సంవత్సరాల కాలం నుండి రైతులు భూములు సాగు చేసుకుంటున్నారని వీరందరికీ పట్టాలు వచ్చాయి కానీ,గత ప్రభుత్వము తీసుకు వచ్చిన ధరణి తో వారి పట్టాలను 2019 సంవత్సరం నుండి 142 సర్వే నెంబర్ గల రైతుల భూములను అడవి భూమిగా వస్తుందని, అదేవిధంగా 143 నుండి 179 వరకు గల సర్వే నెంబర్ భూములను అసైన్డ్ భూమిగా చూపుతుందని, గతంలో తమకు వచ్చిన పట్టాలను ఈ విధంగా ధరణి లో చూపెట్టడం వల్ల తమ ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా అట్టి భూములను అమ్మే, కొనే పరిస్థితి లేదని బాధిత రైతులు వాపోయారని తెలిపారు.సుమారు 1260 ఎకరాల భూమిని అక్కడ రైతులు సాగు చేసుకుంటు న్నారని అట్టి పట్టాలను తిరిగి పునరుద్ధరణ చేయవలసి ఉన్నదని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళడానికి పోరాటాలకు సంసిద్ధం కావాలని కంచ వెంకన్న పిలుపునిచ్చారు.గ్రామాల వారిగా రైతులందరూ పోరాటాలకు కదిలి రావాల్సిందిగా ఆయన కోరారు.అనంతరం కమిటీ వేశామని, కన్వీనర్ గా గుగులోతు లోక్యాను ఎన్నుకున్నట్లు కంచ వెంకన్న తెలిపారు.ఈ సమావేశంలో తాజా మాజీ ఎంపీటీసీ బోడ రాజేందర్,లీ మాజీ ఎంపీటీసీ ఈసం లక్ష్మీనారాయణ, కొండబోయిన రామ్మూర్తి గుగులోతు లింగన్న, తుప్పతి కుమారస్వామి, లింగాల నరేష్,వాంకుడోత్ రమేష్ పాల్గొన్నారు.

## నష్టపోయిన పంటల పరిశీలన

### - ఏఈఓ ఉదయ్ కిరణ్



దంతాలపల్లి,నవంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య): తుఫాన్ నేపథ్యంలో మండలంలోని రామానుజపురం గ్రామంలో పంట నష్ట తీవ్రతను వ్యవసాయ విస్తరణ అధికారి ఇరుగు ఉదయ్ కిరణ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నష్టం పై ప్రాథమిక నివేదికను సిద్ధం చేసి జిల్లా ఉన్నతాధికారులకు పంపనున్నట్లు తెలిపారు. నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం ద్వారా పరిహారం అందేలా కృషి చేస్తున్నామన్నారు.కార్యక్రమంలో గ్రామ రైతులు ఓలాద్రి వెంకట్ రెడ్డి, ధర్మారపు ముత్తి లింగయ్య,ధర్మారపు నాగయ్య రామూర్తి, పాల్గొన్నారు.

## మనస్సున్న మారాజు

### - కొడకండ్ల ఎస్ఐ



కొడకండ్ల,నవంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య) : కొడకండ్ల గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్ లో ఆరవ తరగతి విద్యార్థిని జి కీర్తన పెద్దవంగర మండలం లోని,కాన్వాయ్ గూడెం గ్రామనికి చెందిన విద్యార్థిని కొడకండ్ల మండల కేంద్రంలోని ఉన్న కస్తూరి బాగాంధీ పాఠశాల లో తనుకి హాస్టల్ లో ఉండాలనిపించట్లేదని ఇంటికి వెళ్తాను అని ఏడుస్తూ అల్లరి చేస్తుంది. అని తెలియగానే కొడకండ్ల పోలీస్ స్టాప్ అయిన మేము వెళ్లి అట్టి విద్యార్థినికి కౌన్సిలింగ్ ఇవ్వగా తను ఆలోచన మార్చుకొని నేను స్కూల్లో ఉండి మంచిగా చదువుకుంటాను అని చెప్పినది దానికి ప్రోత్సాహంగా ఒక చిన్న బహుమతి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేజీబీవి ఎస్ఓ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన



భీమదేవరపల్లి, నవంబర్ 06(మేజర్ న్యూస్ సూర్య): సైబర్ మోసాలపై విద్యార్థుల్లో అవగాహన పెంచేందుకు ముల్కనూర్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ఎల్కతుర్తి సిఐ పులి రమేష్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఇంటర్నెట్, మొబైల్ యాప్స్, సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న మోసాలకు ఎవరూ బలికాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకింగ్ లింకులు, ఓటిపి లు, అజ్ఞాత వ్యక్తుల కాల్స్‌పై జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. చిన్న నిర్లక్ష్యం పెద్ద నష్టానికి దారితీస్తుందని హెచ్చరించారు. పోలీసు సిబ్బంది సైబర్ మోసాల తాజా పద్ధతులను వివరించి, ఎవరికైనా మోసం జరిగితే వెంటనే 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజు, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్, సిబ్బంది, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీ దీక్షకు తరలిన కొత్తగూడ బీసీ నాయకులు





కొత్తగూడ, నవంబర్ 06 (మేజర్ న్యూస్ (సూర్య) : బీసీలకు ఆర్థిక రాజకీయ విద్యా ఉద్యోగ అవకాశాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ నర్సంపేట అంబేద్కర్ సెంటర్ లో సోల్తి సారయ్య ఆధ్వర్యంలో చేపట్టిన బీసీ దీక్షకు కొత్తగూడ మండలం నుండి బీసీ నాయకులు బైకు ర్యాలీతో " బీసీల ఐక్యత వర్ధిల్లాలంటూ " నినాదాలు ఇస్తూ తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు పెండ్లి రాజశేఖర్ మాట్లాడుతూ పార్లమెంట్ లో రాజ్యాంగ సవరణ చేసి ఈ శీతాకాల సమావేశంలో నే బిల్లు ప్రవేశపెట్టి అమలు చేయాలని వారు అన్నారు. అదేవిధంగా 42% శాతం రిజర్వేషన్ బిల్లు ను కేంద్ర ప్రభుత్వం తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లను కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు చొప్పరి కుమార్ ముదిరాజ్, బొల్లు రమేష్ యాదవ్, వేయికండ్ల జితేందర్, ఆవుల రమేష్, సిర బోయిన కళ్యాణ్, సిర బోయిన క్రాంతి కుమార్, నరేడ్ల విజయ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# డీసీఎం ద్విచక్ర వాహనం ఢీ

## – ఒకరి మృతి



బచ్చన్నపేట నవంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య) : బచ్చన్నపేట మండలంలోని ఆలింపుర్ రెవెన్యూ శివారలో నేషనల్ హైవే 365 బి రహదారిపై ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొనడంతో ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడ మృతి చెందాడు బచ్చన్నపేట నుండి సిద్దిపేట వైపు వెళ్తున్న డీసీఎంను చేర్యాల నుంచి వస్తునా వాహనదారుడు ఎదురుగా ఢీకొనడంతో ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మృతి చెందాడు మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో అతని గుర్తించడం వీలుకాలేదని సంఘటన స్థలానికి చేరుకున్న బచ్చన్నపేట ఎస్సై ఎస్కే హామీద్ తెలిపారు మృతదేహాన్ని జనగామ ఏరియా ఆసుపత్రి మార్చరికి తరలించమని తెలియజేశారు.

# ఘనంగా ప్రపంచ ట్రాక్టర్ యజమానుల దినోత్సవం

## – పోస్టర్ ఆవిష్కరణ..ట్రాక్టర్లతో ర్యాలీ



బచ్చన్నపేట నవంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య) : ప్రపంచ ట్రాక్టర్ యజమానుల దినోత్సవం సందర్భంగా జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని ఇటికాలపల్లి గ్రామంలో ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించి, ర్యాలీ నిర్వహించారు.ఆనంతరం యూనియన్ అధ్యక్షులు బొడిగం శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ..ప్రతి సంవత్సరం నవంబర్ 6 న ప్రపంచ ట్రాక్టర్ యజమానుల దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.రైతు లేనిదే రాజ్యం లేదు అని రైతు జీవితంలో ట్రాక్టర్ భాగమైందని,గతంలో ఎద్దులతో వ్యవసాయ పనులు చేపట్టేవారని,ట్రాక్టర్లు మార్కెట్లోకి ప్రవేశించాక ,రైతులు ట్రాక్టర్ లతో వ్యవసాయం చేయడం మొదలుపెట్టి,ట్రాక్టర్తో కొద్దిపాటి సమయంలో కొన్ని ఎకరాల మేర పొలం సాగుకు సిద్ధం చేస్తున్నారని,పత్తి, వరి తదితర చేలలో క్రిమిసంహారక మందుల పిచికారీకి సైతం వాడుతున్నారని,వరికోతలకు హార్వేస్టర్, వినియోగి స్తున్నారని. ఒక్కోగ్రామంలో సుమారుగా 20 నుంచి 50 వరకు ట్రాక్టర్లు ఉన్నాయని, ఫ్రంట్ బ్లేడ్, వరికోసే యంత్రాలు సైతం ఉన్నాయని, పొలం పనులే కాకుండా ట్రాక్టర్ వినియోగంతో మరెన్నో కమర్షియల్ పనులు చేస్తున్నారని, ఇంటి నిర్మాణానికి ఇసుక, కంకర, మొరం, ఇటుక తదితర ముడి సరుకుల రవాణకు ట్రాక్టర్ల వాడకం పెరిగిందన్నారు.అనంతరం స్వీట్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి విజ్ఞాన పరీక్షను విజయవంతం చేయండి

- మండల అధ్యక్షులు దేశెట్టి యాకన్న
- సైన్స్ తోటే సర్వతో ముఖాభివృద్ధి సాధ్యం
- జన విజ్ఞాన వేదిక మండల కమిటీ



నెల్లికుదురు నవంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య) చకుముకి విజ్ఞాన పరీక్షను విజయవంతం చేయాలని జన విజ్ఞాన వేదిక మండల కమిటీపిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జనవిజ్ఞాన వేదిక మండలశాఖ ఆధ్వర్యంలో నవంబర్ 7వ తారీకున పాఠశాలస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం జెవివి మండలకమిటీ అధ్యక్షులు దేశెట్టి యాకన్న మాట్లాడుతూ చెకుముకి టాలెంట్ టెస్ట్ ద్వారా పిల్లలు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకుంటారు అని, విద్యార్థిని విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి పెంచుకొని సృజనాత్మకతను వెలికి తీయడానికి చెకుముకి టాలెంట్ టెస్ట్ దోహదపడుతుంది అన్నారు. ప్రజలకు మూఢనమ్మకంపట్ల, డ్రగ్స్ నిషేధంపట్ల, సైన్స్ సెమినార్ లా ద్వారా అందరినీ చైతన్య వంతం చేయడంలో జన విజ్ఞాన వేదిక ఎనలేని కృషి చేస్తుంది అని అన్నారు. మండల స్థాయి పోటీలలో మండల పరిధిలోగల అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆరిగకూటి శ్రీనివాసరెడ్డి, జె వి వి మండల కమిటీసభ్యులు మర్సకట్ల అనిల్ కుమార్, కందికొండ బాబు,సతీష్, ప్రకాష్ బాబు, బండి శ్రీనివాస్, రామ్మూర్తి, సుధాకర్, శ్రీనివాస్, కవిరాజు, సుభాష్, వెంకటేశ్వర్లు , ప్రదీప్ కుమార్ లక్ష్మణ్, గౌరీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవ ఐక్య వేదికను జయప్రదం చేయండి



కాజీపేట నవంబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట మండల కేంద్రంలో అరుంధతి మాదిగ సంఘం అధ్యక్షులు బొడ్డు దేవయ్య దళిత క్రైస్తవ ఐక్యవేదిక వాల్పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 10 వరంగల్ పట్టణంలోని పోచం మైదాన్ కెమిస్ట్రీ భవన్ లో దళిత క్రైస్తవ ఐక్యవేదిక ఆల్ క్రిస్టియన్ ఫెలోషిప్స్ ఆధ్వర్యంలో జరగబోయే రౌండ్ టేబుల్ సమావేశానికి అన్ని సంఘాల నుంచి దళిత క్రైస్తవులు హాజరుకావాలని కోరారు. అన్ని సంఘాల మీద చర్చించి దళిత క్రైస్తవులు సుదీర్ఘంగా పోరాటం చేసే విధంగా ఉండాలని సంఘ పెద్దలు యూత్ కమిటీతో హాజరుకావాలని దళిత క్రైస్తవ ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఈర్ల కుమార్ మాదిగ అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సింగారపు సునీల్, దైవసేవకులు జన్ను ప్రభాకర్, హనుమకొండ జిల్లా ఇన్చార్జ్ పొరవాటి రవి, జిల్లా కన్వీనర్ మాతంగిరాజు, జిల్లా కో కన్వీనర్ ఇమ్మడి సంజీవ్ కుమార్, లింగాల ఇమ్మానియేల్, జిల్లా కో కన్వీనర్ ఈర్ల హరినాథ్, సిలువేరియోహాన్ పాల్గొన్నారు.

# శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జునస్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు



చెన్నారావుపేట నవంబర్ 6 మేజర్ న్యూస్ సూర్య : కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీశైలం భ్రమరాంబ మల్లి కార్జున స్వామిని నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు దర్శించుకున్నారు ..శ్రీ శైలం సందర్శించిన వారిలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, చెన్నారావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దన రమేష్,జిల్లా కార్యదర్శి మోగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, నర్సంపేట నల్ల బెల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు గజ్జి రాజు,వైనాల అశోక్, నాయకులు పాలయి రవికుమార్,మాధవరెడ్డి,బైరీ మురళి,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు అమీరొద్దీన్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హరీష్, పాల్గొన్నారు..

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



కేసముద్రం,నవంబర్ 6: మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు గురువారం కల్వల మోడల్ స్కూల్,ఇంటర్మీడియట్ విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా పార్ట్ టైం ఉద్యోగం పేరుతో నిరుద్యోగులను మోసం చేస్తున్న తీరుపై,నకిలీ ట్రేడింగ్,ఆన్ లైన్ లో జరుగు ఇతర మోసాలు, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ మీద అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో కేసముద్రం సీఐ సత్యనారాయణ, ఎస్ ఐ క్రాంతి కిరణ్, రెండవ ఎస్ఐ నరేష్ ,ఇనుగుర్తి ఎస్ఐ కరుణాకర్, బ్లూ కోర్ట్ సిబ్బంది రజిత, రాజేందర్,రాంజీ, ఉపాధ్యాయులు రమేష్ సోమయ్య, నరసయ్య, కృష్ణ నాయక్,విద్యార్థిని , విద్యార్థులు,అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# నల్లబెల్లిలో మౌలిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

## – నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి సిపిఐ ఆధ్వర్యంలో మెమోరండం



నల్లబెల్లి, నవంబర్ 6 మేజర్ న్యూస్ సూర్య : నల్లబెల్లిలో మౌలిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం సిపిఐ ఆధ్వర్యంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మెమోరాండం అందజేశారు . ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింద కుమారస్వామి మాట్లాడుతూ నల్లబెల్లిలో పేరుకుపోయిన సమస్యలను వివరించారు. మెయిన్ రోడ్డు పొడవున డ్రైనేజీ సిస్టం మొత్తం దెబ్బతిన్నదని ,గతంలో కట్టిన సైడ్ కాలువలు పూర్తిగా కూలిపోయి మట్టితో నిండిపోయి రోడ్డుకి ఇరువైపులా పిచ్చి మొక్కలతో నిండి పోయిందన్నారు. డివైడర్ సిస్టంతో వేసిన సిసి రోడ్డుకు బయట ఉండవలసిన విద్యుత్ స్తంభాలు కొలతల ప్రకారం రోడ్డుకు అవతల ఉండే విధంగా చర్యలు చేపట్టకుండానే యధావిధిగా స్తంభాలను అలాగే ఉంచి సీసీ రోడ్డు వేయడం వలన విద్యుత్ స్తంభాలు రోడ్డులో అస్తవ్యస్తంగా ఉండడం వలన వాహనదారులకు ఉండవలసిన రోడ్డు వెడల్పు వినియోగంలోకి రాక వాహనదారులకు ఇబ్బంది కలుగుతుందన్నారు. అంతర్గత రోడ్ల నిర్మాణం తగినంత వెడల్పుగా లేకపోవడం వలన ఒక వాహనం ఎదురైతే మరో వాహనం వెళ్లకుండా వెనక్కి రావలసిన పరిస్థితి ఉందన్నారు. అంతర్గత రోడ్లకు ఇరువైపులా సైడ్ కాలువలు లేకపోవడం వలన వర్షపు నీరు ఇండ్లలో వాడిన డ్రైనేజీ నీటితో దుర్గంగా మారిందన్నారు. రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ లో నాటిన చెట్ల మొక్కలు సంరక్షణ లేక ఎండిపోవడమే కాకుండా గ్రీనరీ స్థానంలో గడ్డి పిచ్చి మొక్కలతో నిండిపోయిందని తెలిపారు. సెంట్రల్ లైటింగ్ సిస్టంను ఏర్పాటు చేయాలన్నారు. చుట్టూ 31 గ్రామ పంచాయతీలు ఇతర మండలాలకు సంబంధించిన గ్రామాల ప్రజలు ప్రతిరోజు వ్యాపార వాణిజ్య అవసరాల కోసం మండల కేంద్రానికి రావడం వలన ప్రజలకు రోడ్డు విశాలంగా ఉన్నప్పటికీ అసౌకర్యంగా ఉందన్నారు. అంతేకాకుండా ప్రతి సోమవారం మండల కేంద్రంలో సంత ఉండటం మూలంగా సంతకు ప్రత్యేకంగా స్థలం లేకపోవడం వలన రోడ్డు మీదనే చిరు వ్యాపారులు సంతగా ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు నడుపుకోవడం వలన సంతకు వచ్చే ప్రజల రద్దీతో రోడ్డు నడవడానికి ద్విచక్ర వాహనాలు కూడా పోవడానికి తీవ్ర ఇబ్బందులు పడవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆర్టీసీ బస్సులు ఇతర వాహనాలకు సోమవారం వచ్చిందంటే ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడుతు న్నాయన్నారు. తహసిల్దార్, ఎంపిడివో, గ్రామ పంచాయతీ, పాఠశాలల ఆవరణలో సిసి లేకపోవడం వలన నీళ్లు నిలిచి అధికారులకు విద్యార్థులకు ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా ఉందన్నారు ఈ కార్యాలయాలలో వెంటనే సిసి వేయాలన్నారు.సంతను రోడ్డు మీద కాకుండా బయట ఏర్పాటు చేయడానికి కావలసిన స్థల సేకరణతో పాటు మంచినీరు మరుగుదొడ్ల వసతులను కల్పించడానికి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది అన్నారు అలాగే కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు చేతివృత్తుదారులకు ప్రతి మండల కేంద్రంలో 50 వ్యాపార కేంద్రాలను నిర్మించి వృత్తిదారుల సముదాయాన్ని ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ ప్రకారం పండ్లు కూరగాయలు చికెన్ , చేపలు, సెలూన్ షాపులు, బంగారు వెండి నగలు, వడ్రంగి, కమ్మరి కుమ్మరి రజక చేతివృత్తులకు సంబంధించిన మడిగలను నిర్మించుటకు స్థలన సేకరణ చేయుటకు గాను కృషి చేయాలనీ కోరగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సానుకూలంగా స్పందించారన్నారు. ప్రాధాన్యతా క్రమంలో నల్లబెల్లిలో పనులు ప్రారంభించడానికి సంబందిత అధికారులను వెంట పెట్టుకొని నల్లబెల్లి సందర్శి స్తామన్నారు.సానుకూలంగా స్పందించిన దొంతి మాధవరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయాలకతీతంగా గ్రామంలో ముఖ్యమైన మౌళిక సమస్యల పరిష్కారానికి గ్రామంలోని అన్ని పార్టీలు, సామాజిక, ప్రజాసంఘాల నాయకులు, గ్రామ ముఖ్యులతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అందరం కలిసే గ్రామాభివృద్ధికి తోడ్పడేలా త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్తు కార్యాచరణ చేపడతామన్నారు. కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం మండల కార్యదర్శులు కడియాల క్రాంతి కుమార్, బోడిగే సమ్మయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి పరికి కోర్నాలు, బీసీ హక్కుల సాధన సమితి మండల నాయకులు కోల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదలు సంఘటిత శక్తిగా ఎదగాలి

## – అభ్యుదయ రచయిత జి.వై.గిరి







జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి నవంబర్ 06 మేజర్ న్యూస్) : పేదలు సంఘటిత శక్తిగా ఎదగాలని గొప్ప ఆశయంతో జనగామ ప్రాంత అభ్యుదయ కవి, దివంగత జి.వై.గిరి సృజించిన "సమస్త పేదలమంతా ఒకటై సంఘశక్తిగా నిలబడుదాం" అనే పాట స్వచ్ఛంద సంస్థల మన్ననలు పొందిందని సమీక్షా విశ్లేషకులు,కవి, ప్రభుత్వ ఉపాధ్యాయులు పొట్టబత్తిని భాస్కర్ అన్నారు. గురువారం జనగామలో ఆయన పాటపై సమీక్ష చేశారు. "ఐక్యతతో అభివృద్ధి" అనే శీర్షికతో 1980లో రాసిన పాట అనాటి స్వచ్ఛంద సంస్థల కార్యకలపాలకు ఒక ఆయుధంగా ఉపయోగపడింది. ఐక్యంగా ఉన్నప్పుడే అభివృద్ధి చెందుతారని పాటలో ఘంటాపదంగా జి.వై.గిరి చెప్పారు. పేదలు, బడుగు బలహీనులు, నిర్భాగ్యులు, అన్నార్థులు, శ్రామికులు ముడి సరుకుగా ఉంటారు. వారి చుట్టే సమాజం తిరుగుతుంది. పేదలు ఒక్కటై సంఘశక్తిగా మారి గ్రామీణ సమగ్రాభివృద్ధికై స్వచ్ఛందంగా పోరాటాలి అని పాటలో వివరించారు.కొండల్లో కోనల్లో, కారడవుల్లో, గాఢాంధకారంలో నివసించే ఎందరో నిర్భాగ్యులకు ఎంతో మందికి ఆసరా అయ్యి చేయూత నిద్దామని పాటలో సహకార భావం కనిపిస్తుంది. మరో చోట పేదల కడుపు కొట్టి అందలం ఎక్కే వారి గురించి గట్టిగా ప్రశ్నిస్తూ...ఎలాంటి ప్రభుత్వ ఫలాలు అందక అట్టడుగున జీవించే వారి గురించి ఆక్రోశం స్పష్టంగా కనిపిస్తుంది. రెండు వర్గాలుగా వీడి ఉండటానికి కారణమేమిటో అని పాటలో ప్రశ్నిస్తారు.అనేక కులాలు, మతాల పేరుతో కొట్టుకు చస్తున్న ప్రజానికాన్ని ఒక్కతాటి మీద నడిపి వారి జీవితాలను చక్కదిద్దుదామని పాటలో ఆశయ సిద్ధి కనిపిస్తుంది. చదువుతో ఉపయోగాలు అక్ష జ్ఞానం లేకపోతే ఎంత నష్ట పోతామో.., అడుగడుగునా గ్రామాల్లో, గుడిసెల్లో అక్షర జ్యోతులు వెలిగిద్దామని పాటల్లో వెలుగు క్రాంతివంగా కనిపిస్తుంది.ఆడా మగా తేడా లేకుండా అందరు చదువు నేర్చుకోవాలని, జీవితాల్లో వెలుగులు నింపుదామని పాటలో చక్కగా వివరించారు.మనిషిని మనిషిగా చూడడం మానవులంతా ఒక్కటే అని, మార్గదర్శనం చేయడమే మానవత్వమని పాటలో రచయిత ప్రవచిస్తారు. ఈ సృష్టిలో సకల సంపదలు సర్వజనులవని సమస్త ప్రపంచానికి చాటిచెప్పుదామని పాటలో అంటారు.. ఇలా భావావేశాలతో జి.వై.గిరి రాసిన ఈ పాటలో పేదరికాన్ని శ్రమ జీవనాన్ని, నిరక్షరాస్యతను, తద్వారా పొందే కష్టాలను ఏకరువు పెడుతూ.., వీటన్నిటినీ అధిగమిస్తూ సంపద సృష్టించుకుంటూ ముందు కెళ్దామని మార్గదర్శనం చేస్తారు. రచయిత శ్రమజీవుల,పీడితుల పక్షపాతి. సమాజ మార్పును కాంక్షించిన స్వాప్నికులు. 1980లో భవనగిరిలో ఓ స్వచ్ఛంద సేవా సంస్థల మహసభ సందర్భంగా– అప్పటికి కప్పుడు పాట రాసి, పాడిన గొప్ప ఆశుకవి, వాగ్గేయకారులు. దివంగత జి.వై.గిరి పాత జనగామ తాలూకా వడ్లకొండ గ్రామ వాస్తవ్యులు. నిరుపేద వడ్రంగి కుటుంబంలో జన్మించి బాల్యంలో కడు కష్టాలను ఎదుర్కొని నిల్చిన ధీరుడు. మా తండ్రి పొట్టబత్తిని పాండురంగం సమకాలికులు. పార్టీ పరంగా మంచి స్నేహితులు. ఆలా జి.వై.గిరితో ప్రత్యక్ష సంబంధం, సాన్నిహిత్యం ఉండేదని పొట్టబత్తిని భాస్కర్ గుర్తు చేసుకున్నారు.

# కస్తూరిబా గాంధీ పాఠశాలని సందర్శించిన అడిషనల్ కలెక్టర్

బచ్చన్నపేట నవంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య) : అడిషనల్ కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి పింకేష్ కుమార్ బచ్చన్నపేట మండలంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని స్థానిక ప్రాథమిక పాఠశాల మరి పోచన్నపేట ప్రాథమిక పాఠశాల ని సందర్శించారు,కస్తూరిబా పాఠశాలలో జరుగుతున్న భవన నిర్మాణాన్ని పరిశీలించి ఇంకా చేయవలసిన పనులను గురించి సూచనలు సలహాలను ఇంజనీరింగ్ విభాగానికి మరియు కాంట్రాక్టర్కు సూచించారు. అదేవిధంగా పాఠశాలలోని వంటశాలను సందర్శించి పరిశుభ్రత మొదలగు విషయాలపై , మరియు వంట సామాగ్రి ఆహార వస్తువుల నాణ్యతను పరిశీలించారు సందర్శించి వాటి నిలువలను రిజిస్టర్లో నమోదు వివరాలను సరి చూశారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి పాఠశాలలో అసౌకర్యంగా ఉన్న తరగతి గదులను ఉపయోగించరాదని వాటికి బదులుగా ఎదురుగా ఉన్నటువంటి గదులను ఉపయోగించాలని సూచించారు అందులో పని చేస్తున్న అంగన్వాడి సెంటర్ ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఖాళీ చేయించాలని ఎంపీడీవోని ఆదేశించారు ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు అనంతరం ప్రాథమిక పాఠశాల పోచన్నపేట ను సందర్శించారు అక్కడ పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కొరకు పాఠశాలలో పైలెట్ ప్రాజెక్టుగా వాల్ పెయింటింగ్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు మధ్యాహ్నం భోజనం వివరాలను పరిశీలించారు.





# విశిష్ట సేవలు అందిస్తున్న పీఈటి సుజాత



నల్లబెల్లి, నవంబర్ 6, మేజర్ న్యూస్ సూర్య : కేజీబీవీ నల్లబెల్లి విద్యాలయంలో పనిచేస్తున్న పిఈటి కొక్కు సుజాత గత 14 సంవత్సరాల నుండి విశిష్టమైన నిబంధనతో సేవలందిస్తున్నారు. విద్యార్థి నీలకువ్యక్తిగత క్రీడలు మరియు మార్షల్ ఆర్ట్స్ ప్రోత్సహిస్తూ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని సుజాత శిక్షణలో తన శిష్యురాలు తన శిష్యురాలు ఏ మానస రెజ్లింగ్ లో తెలంగాణ రాష్ట్రాన్ని జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించడం జరిగింది. ఇట్టి విషయాన్ని పురస్కరించుకొని సమగ్ర శిక్షణ తెలంగాణ ప్రాజెక్ట్ డైరెక్టర్ పాఠశాల విద్యా సంచాలకులు డాక్టర్ ఈ నవీన్ నికోలాస్ ఐఏఎస్ మాట్లాడుతూ సుజాతను ముఖ్యమంత్రి దృష్టిలోకి సాధికారత స్ఫూర్తిని నిజంగా ఆచరణలో చూపుతున్నారని వ్యక్తం చేస్తూ సుజాతను సత్కరించడం జరిగింది కేజీబీవీ నల్లబెల్లి పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఏ సునీత ఉపాధ్యాయులందరూ పాల్గొన్నారు

# లోన్ యాప్స్ మాయలో పడొద్దు

## - సీఐ హరికృష్ణ



కమలాపూర్ నవంబర్ 06 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో గురువారం సైబర్ క్రైమ్ పైన కమలాపూర్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ హరికృష్ణ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ డివైస్ ను ఉపయోగించి ప్రజలను మోసం చేసే విధానమే సైబర్ క్రైమ్ అని , దీని ద్వారా ఫైనాన్షియల్ గా, మ్యాన్ ఫైనాన్షియల్ గా మోసాలు జరుగుతున్నాయని తెలిపారు. అక్షరాస్యులు నిరక్షరాస్యులు అన్న తేడా లేకుండా అందరూ దీనికి బాధితులు అవుతున్నారని తెలిపారు. ఈ మధ్యకాలంలో ఇటువంటి మోసాలు ఎక్కువయ్యాయని తగు జాగ్రత్తలు తీసుకుంటే ఈ సమస్య అధిగమించవచ్చునని తెలియజేశారు. డిజిటల్ అరెస్ట్ ఓటిపి మోసాల గూర్చి , లోన్ ఆప్స్ గూర్చి, జాబ్స్ ఇప్పిస్తామని ఎలా మోసం చేస్తారో అన్న విషయాల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఫోటో మార్ఫింగ్ చేసి ఎలా బ్లాక్ మెయిల్ చేస్తారో వివరించారు. డిజిటల్ అరెస్ట్ చేసామని ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే వెంటనే పోలీస్ శాఖలను సంప్రదించాలని, ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐ గారితో పోలీస్ బృందం మరియు ఉపాధ్యాయుల బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో చదివి విద్యలో రాణించాలి

## - పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి
## - ప్రధానోపాధ్యాయులు సిహెచ్ విష్ణువర్ధన్ రావు



కొత్తగూడ నవంబర్ 06 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండలంలోని జెడ్ పి హెచ్ ఎస్ పోగుల్లపల్లి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతోపాఠశాలప్రధానోపాధ్యాయులు సిహెచ్ విష్ణువర్ధన్ రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పధానోపాధ్యాయులు సిహెచ్ విష్ణువర్ధన్ రావు మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి విద్యలో రాణించాలని రాబోయే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు 100% శాతం ఉత్తీర్ణత కావడానికి కావాల్సిన మెలకువలను, జాగ్రత్తలను తెలియజేశారు. ప్రతి ఉపాధ్యాయునికి నలుగురు విద్యార్థుల చొప్పున బాధ్యతలు అప్పగించామని, వారు విద్యార్థులను ఫోన్ కాల్ ద్వారా ఐదు గంటలకు మేల్కొల్పి చదివే విధంగా ప్రోత్సహించాలని, విద్యార్థులకు ఉదయం ఒక గంట సాయంత్రం ఒక గంట ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నామని, విద్యార్థులు సబ్జెక్టులను టైం టేబుల్ ప్రకారం విభజించి చదవాలని ఉపాధ్యాయులు తరచుగా టెస్టులు పెట్టి ఏ అంశాలలో విద్యార్థులు వెనుకబడి ఉన్నారో తెలియజేస్తూ ఆ అంశాలను పునఃశ్చరణ చేయాలని, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి వారు ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. అదేవిధంగా తల్లిదండ్రుల బాధ్యతగా విద్యార్థులను ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని వారి కి ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించి ,వారి ఆరోగ్యాన్ని కాపాడాలని తెలియజేశారు .ఈసమావేశంలోఉపాధ్యాయులు నెల్లుట్ల. భాస్కర్,ఎన్ సుమన్, డి. సుధాకర్, మండల. రాజకుమార్, ఎండి .పాషామీయా , నరసయ్య, ఓ సాంబయ్య ఏ. వసంత, జుమ్మాలాల్ బి. శ్రీలత వి మదన్మోహన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# బబ్బూరి రాగవితారను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

దేవరుప్పుల నవంబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని పెద్దమదూర్ గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బీఆర్ఎస్ జనగామ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ రమాదేవి దంపతుల కుమార్తె





చిన్నారి బబ్బూరి రాగవితార (ఖుషి) జన్మదినోత్సవము శ్రీకాంత్ గౌడ్ స్వగృహం హైదరాబాద్ లో నిర్వహించగా ఖుషి జన్మదిన వేడుకలలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ జన్మదిన వేడుకలో పలువురు కార్పొరేటర్ ప్రముఖ రాజకీయ నేతలు వ్యాపారవేత్తలు పాల్గొని ఖుషి ని ఆశీర్వదించారు.

# అయ్యప్ప భక్తునికి ఆక్సిజన్ మిషిన్ అందజేత



కొత్తగూడ నవంబర్ 06 (మేజర్ న్యూస్ (సూర్య) : కొత్తగూడ మండలం లోని గాంధీనగర్ గ్రామానికి చెందిన అయ్యప్ప భక్తుడు యాదగిరి గోవర్ధన్ గురుస్వామి ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న నర్సంపేట శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం చైర్మన్ మాధవ శంకర్ అధ్యక్షుడు సైప సురేష్ కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి క్యాషియర్ దొడ్డ రవీందర్ రోటరీ క్లబ్ నర్సంపేట అధ్యక్షులు బాదం రంజిత్ ధర్మశాస్త్ర సేవ సమితి అధ్యక్షులుశ్రీరామ్ కిరణ్ కార్యదర్శి మాలే రాజేష్ ఉపాధ్యక్షులుప్రతాపని శ్రీకాంత్ క్యాషియర్ గండు నవీన్ ల సహకారంతో 60 వేల రూపాయల విలువ గల ఆక్సిజన్ మిషన్ అందివ్వడం జరిగింది అధ్యక్షులు సైప సురేష్ మాట్లాడుతూ.. గోవర్ధన్ గురుస్వామి కొత్తగూడ మండలంలో ఎంతోమంది అయ్యప్ప స్వామి మాలదారులకు మార్గదర్శకంగా నిలిచారనీ అన్నారు. తనకు ఎల్లవేళలా అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను అని అన్నారు.తనకు ఆక్సిజన్ మిషన్ అందించిన నర్సంపేట శ్రీ ధర్మశాస్త్ర సేవా సమితి కమిటీ సభ్యులందరికీ గోవర్ధన్ గురుస్వామి కృతజ్ఞతలు తెలియజేశారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారం నిర్వహించిన జిడబ్ల్యూఎంసి కార్పొరేటర్



కాజీపేట నవంబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా బోరబండ ఇంచార్జ్ వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ ఎంపీ కడియం కావ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుకై ప్రచారం నిర్వహించిన 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్. ఈ కార్యక్రమంలో 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి, 5వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమాన్ పోతుల, మమ్మీల రాజు, తాడిశెట్టి విద్యాసాగర్, బోడ డిన్న, చీకటికి ఆనంద్, నెక్కొండ కిషన్, సతీష్, బంక సరళ-సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# వరి పంట నష్టంతో రైతు ఆవేదన



భీమదేవరపల్లి, నవంబర్ 06(మేజర్ న్యూస్ సూర్య): మొంథా తుఫాను కారణంగా తీవ్రస్థాయిలో నష్టపోయానని భీమదేవరపల్లి మండలంలోని గట్లనర్సింగాపూర్ గ్రామానికి చెందిన జనగాం శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గురువారం మీడియాతో మాట్లాడుతూ గ్రామంలో 6 ఎకరాల్లో వరి పంట సాగు చేసి సుమారు రూ.2 లక్షలు పెట్టుబడి పెట్టినట్లు పేర్కొన్నారు. కానీ తుఫాను వర్షాలతో పంట నీటిలో మునిగి, పొలంలో ఇసుక మేటలు ఏర్పడడంతో పంట పూర్తిగా ధ్వంసమయ్యిందని, దీంతో ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయినట్లు వాపోయాడు. ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని వేడుకున్నాడు. గురువారం ఏఈఓ శైలజ పంటలను పరిశీలించి జరిగిన నష్టాన్ని అంచనా వేశారు. మండల వ్యాప్తంగా 6 వేల ఎకరాల్లో వరి పంట నష్టం నమోదయిందని అధికారులు వెల్లడించారు. అయితే ప్రభుత్వం నష్టపరిహారం దిశగా చర్యలు తీసుకుంటుండగా, సహాయం త్వరగా అందించాలని మండల రైతాంగం కోరుతోంది.

# బీసీ రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ జరగాల్సిందే

- బీసీ రిజర్వేషన్లపై పోరాటాన్ని పల్లె పల్లెకు విస్తరిస్తాం
- హన్మకొండ అంబేద్కర్ విగ్రహం నందు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మౌన దీక్ష
- బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్

హసన్పర్తి, నవంబర్ 6, మేజర్ న్యూస్ (సూర్య). జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే రాజ్యాంగ సవరణ చేయాలని బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ డిమాండ్ చేశారు. బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం హన్మకొండలో అంబేద్కర్ జంక్షన్ దగ్గర అంబేద్కర్ విగ్రహం వద్ద విగ్రహం వద్ద బీసీ జేఏసీ నాయకులు మౌన దీక్ష చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడారు. జనాభాలో 10 శాతం ఉన్న అగ్రవర్ణాలు రాజకీయ అధికారాన్ని చేజిక్కించుకొని, అన్ని రంగాలను శాశిస్తూ, బీసీలను అణగదొక్కుతున్నారని మండిపడ్డారు. జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలు మాత్రం అగ్రవర్ణ పార్టీల జెండాలు మోసే కార్యకర్తలుగాను, ఓట్లు వేసే యంత్రాలుగాను మిగిలిపోతున్నారన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెడితే, మద్దతునిచ్చిన బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు రెండు నాలుకల ధోరణితో వ్యవహరిస్తూ,బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని, లేకుంటే బీసీ ఉద్యమాన్ని పల్లె పల్లెకు విస్తరించి బిజెపికి తగిన గుణపాఠం చెప్తామన్నారు. దేశంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు వచ్చిన తర్వాత రిజర్వేషన్లు లేని వర్గం అంటూ ఏదీ లేదన్నారు. దగాపడ్డ బీసీలు దండు కట్టే సమయం ఆసన్నమైందన్నారు. తెలంగాణ ఉద్యమ తరహాలోనే బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్ళనున్నట్లు వేణుగోపాల్ గౌడ్ వెల్లడించారు. డిసెంబర్ మొదటి వారంలో బీసీల చలో ఢిల్లీ పార్లమెంట్ ముట్టడి చేపడతామని, జనవరి 4వ వారంలో లక్ష మందితో వేల వృత్తులు..కోట్ల గొంతులు.. అనే నినాదంతో హైదరాబాదులో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు. ఈ రోజు కార్యక్రమంనికి లంబాడి హక్కుల పోరాట సమతి, ఎమ్మార్పీఎస్ మద్దత్తు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ దాడి మల్లయ్య యాదవ్, బోనగాని యాదగిరి గౌడ్, బీసీ జేఏసీ మహిళా నాయకురాలు తమ్మేలా శోభరాణి, మాదం పద్మజ దేవి, తెల్ల సుగుణ, హైమావతి, కిషోర్ బీసీ జేఏసీ జిల్లా నాయకులు బచ్చు ఆనందం, దాడి రమేష్ యాదవ్,గొట్టే మహేందర్,డా.ఒడితల రాము, తంగళ్లపెల్లి రమేష్, పంజల మధు గౌడ్, జ్ఞానేశ్వర్, రజనీకాంత్,పొన్నం సంపత్,చాగంటి రమేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.




# విద్యతో పాటుగా క్రీడల్లోనూ రాణించాలి

- మండల స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదగాలి
- మరిపెడ ఎస్ హెచ్ వో వీరభద్రరావు

మరిపెడ,నవంబర్ 06,మేజర్ న్యూస్(సూర్య): విద్యార్థులు విద్యతో పాటుగా క్రీడల్లోనూ రాణించాలని, మండల స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదిగేందుకు స్పోర్ట్స్ మీట్ దోహదపడతాయని మరిపెడ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ వో వీరభద్ర రావు అన్నారు. గురువారం ఆయన తెలంగాణ రాష్ట్ర రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. క్రీడలతో మానసికోల్లాసంతో పాటు శారీరక దృఢత్వం లభిస్తుందని ప్రతి విద్యార్థి దైనందిక జీవితంలో క్రీడలు ఒక భాగం కావాలన్నారు. విద్యార్థులు క్రీడలల్లో రాణించి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు, మొబైల్స్ కు దూరంగా ఉంటూ బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో అనితా దేవి, అదనపు ఎస్ఐ కోటేశ్వర్ రావు, దాత రేసు సత్తి రెడ్డి, ట్రస్మా రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ అంబటి వెంకట్ రెడ్డి, జిల్లా నాయకులు జర్పుల కాలునాయక్, శ్రీధర్ రెడ్డి, వెంకన్న, మండల అధ్యక్షుడు మీరా హుస్సేన్, మండల నాయకులు భరత్, గ్యాస్పర్, లక్ష్మయ్య, పీఈటీలు సురేష్, భద్రయ్య,యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.



# తక్కువ మొత్తంలో లాభం చూపిఎక్కువ మొత్తంలో దోచుకోవడమే సైబర్ కొత్త ట్రెండ్

- ఎస్ఐ చిర్ర రమేష్ బాబు
- సోషల్ మీడియానే అడ్డాగా సైబర్ నేరగాళ్ళు

నెల్లికుదురు నవంబర్6 మేజర్ న్యూస్(సూర్య) రోజు రోజుకి సైబర్ నేరగాళ్ల ఆగడాలు ఎక్కువవుతున్న నేపథ్యంలోయువతసామాజిక మాధ్యమాలు ఎక్కువగా వాడుతున్న క్రమంలో తక్కువ మొత్తంలో లాభం చూపివారి వద్ద నుండి ఎక్కువ మొత్తాన్ని లాగడమేసైబర్ నేరగాళ్ల సరికొత్త ఎత్తుగడల మారిందని ఎస్సైరమేష్ బాబుఅన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో సైబర్ జాగ్రోక్తదివాస్ లో భాగంగా విద్యార్థులకుసైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూఇంట్లో నుంచే పనులు చేసుకుంటూ రోజుకు వేళల్లో సంపాదించవచ్చు అని,తర్వాత వీఐపీ మెంబర్ అవ్వండి బిగ్ టాస్క్ లు చేయండి,రోజుకు 20శాతం 30శాతం లాభాలు పొందండి అంటూగూగుల్ పే ఖాతాలను వారి అదుపులోకి తీసుకొనిఅధికమొత్తంలో పెట్టుబడులు పెట్టించుకుని డబ్బు తీసుకొని మాయమవుతున్నారని అన్నారు. ముందుగా డబ్బు వాడికే వెబ్సైట్ అయినాపార్ట్ టైం జాబ్ అయినా 100శాతం నకిలీ అనిఅన్నారు. ప్రభుత్వ ఆమోదిత అధికారిక కంపెనీలను మాత్రమే నమ్మాలని,వీలైనంత ఎక్కువగా సోషల్ మీడియాలో గడపవద్ద నియువతకు సూచించారు. ట్రేడింగ్ యాప్, వెబ్సైట్,ఎస్ఈ బి ఐ,ఆర్.బి.ఐ వద్ద రిజిస్టర్ అయిందా లేదా అనిచెక్ చేయాలని అన్నారు. తెలియని వ్యక్తుల అకౌంట్లోకియూపీఐ పేటీఎం గూగుల్ పేల ద్వారాడబ్బు పంపవద్దని సూచించారు. ఎల్లప్పుడూ అధికారికబ్రోకర్ లేదా బ్యాంకు ద్వారా మాత్రమే ఐపిఓలోపెట్టుబడి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలోపోలీసు సిబ్బంది పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.



# నిర్దేశిత బోధన పద్ధతులను పాటించాలి

- ఎంఈఓ గుమ్మడి లక్ష్మీనారాయణ



కొత్తగూడ నవంబర్ 06 (మేజర్ న్యూస్ (సూర్య) : కొత్తగూడ మండల కేంద్రంలోని ఎంపీయుపీఎస్ కొత్తగూడ పాఠశాలలో ఎదుళ్లపల్లి కాంప్లెక్స్ స్థాయి ప్రధానోపాధ్యాయులకు సమీక్షా సమావేశం గురువారంరోజున, ఎం ఈ ఓ (కాంప్లెక్స్ హెచ్ఎం)గుమ్మడి లక్ష్మీనారాయణ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో వారు మాట్లాడుతూ.. పాఠశాలల్లో పీరియడ్ ప్లాన్ ప్రకారం బోధన జరిగే విదంగా చూడాలని ఆయా పాఠశాల హెచ్ఎం లకు సూచించారు. ప్రతి పాఠశాలలోటీఎల్ఎం, బోధన పద్ధతులను అనుసరించి బోధన చేయాలని తెలిపారు. పాఠశాల సమయంలోఅవసరానికి మాత్రమే మొబైల్ ఫోన్ వాడకం జరగాలన్నారు. పాఠశాలలో అన్ని విద్యా సంబంధిత రికార్డుల నిర్వహణ చేయాలని తెలిపారు. పాఠశాలలకు సంబందించిన ప్రతి ఆన్లైన్ పనులను సకాలంలో జరిగేలా చూడాలలన్నారు. ఇప్పడి వరకు విద్యార్థులకు నిర్వహించిన ఫార్మాటివ్, సమ్మేటివ్ అస్సేస్మెంట్ ఫలితాలను సీసీఈ డేటా ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే ఉపాధ్యాయులకు శాఖాపరమైన చర్యలు తీసుకోబడతాయి కనుక అనుమతి లేకుండా సమీక్షా సమావేశానికి గైర్హాజరైన కొత్రతండా, ముస్మీ ప్రాథమిక పాఠశాలలప్రధానోపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సీ ఆర్పీ వెంకన్న, ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముల్కనూరులో అతిభారీ లారీ సందడి



భీమదేవరపల్లి, నవంబర్ 06(మేజర్ న్యూస్ సూర్య) : భారీ యంత్రాలను మోసుకెళ్లే అతి పెద్ద లారీ హనుమకొండ జిల్లాలోని భీమదేవరపల్లి మండలం ముల్కనూరుకు గురువారం చేరింది. ఏకంగా 90 టైర్లతో ఉన్న ఈ లారీని చూసేందుకు స్థానికులు ఆసక్తిగా తిలకించారు. గుజరాత్ నుంచి వరంగల్ దాకా ఆక్సిజన్ ప్లాంట్ సామగ్రిని ఈ అతిభారీ వాహనం తీసుకెళ్తోంది. మెల్లగా కదులుతూ ముల్కనూరుకు వచ్చిన ఈ లారీ కుడి, ఎడమ వైపులా 40 చొప్పున 80 టైర్లు, ముందుభాగంలో ఉన్న ఇంజిన్‌కు 10 టైర్లు కలిగి ఉండడం విశేషంగా మారింది. రోడ్డుపై దాని ప్రయాణం చూసి ప్రజలు ఆశ్చర్యానికి లోనయ్యారు.

# భారతీయ జనతా పార్టీ జీడికల్ నూతన కమిటీ ఎన్నిక



లింగాలఘణపురం నవంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య) : భారతీయ జనతా పార్టీ లింగాల ఘనపురం మండల పార్టీ అధ్యక్షులు కొండబోయిన సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో జీడికల్ గ్రామ శాఖ నూతన కమిటీ అధ్యక్షులుగా గండబోయిన రాజు ని నియమించడం జరిగింది,అదేవిధంగా ఉపాధ్యక్షులుగా రాంబాబు, సంపత్, ప్రధాన కార్యదర్శి మూల వెంకట్ రెడ్డి, కార్యదర్శిలుగా, సందీప్, ఓర్సు నవీన్,కార్యవర్గ సభ్యులు, కిరణ్, మల్లేష్,శివ, పవన్,గారిని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు మచ్చగిరి, మండల ఉపాధ్యక్షులు సాయి కుమార్,సీనియర్ నాయకులు, పరుశరాములు, యాగండ్ల మల్లేష్, నరేష్,శ్రీకాంత్ పాల్గొన్నారు.

# అట్టహాసంగా టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్ 11వ జోనల్ గేమ్స్

- జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఎంజడ్వో అలివేలు
- ఖమ్మం జోన్లోని 11పాఠశాలలకు చెందిన 935మంది విద్యార్థులు హాజరు
- మూడు రోజుల పాటు అథ్లెటిక్స్,ఔట్ డోర్ క్రీడల నిర్వహణ



మరిపెడ,నవంబర్ 06,మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్ గురుకుల పాఠశాలలో 11వ జోనల్ గేమ్స్ గురువారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పాఠశాల ప్రిన్సిపాల్ దయాకర్ అధ్యక్షతన నిర్వహిస్తున్న కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంజడ్వో అలివేలు, డీసీవో జాక్వెలిన్,క్రీడల అధికారిని రూత్మని,డీఎంహెచ్వో డాక్టర్ రవి రాథోడ్,డోర్నకల్ స్పెషల్ ఆఫీసర్ కిరణ్ కుమార్ ముఖ్యఅతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మూడు రోజులపాటు అథ్లెటిక్స్,ఔట్ డోర్ గేమ్స్ విభాగాల్లో క్రీడలు నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో ఖమ్మం జోన్ లోని 11పాఠశాలల సుమారు 935మంది విద్యార్థులు పాల్గొననున్నారు. తొలిరోజు కబడ్డీ,ఖోఖో,లాంగ్ జంప్, 5కి.మీ పరుగు పందెం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్టీజోనల్ అధికారిని అలివేలు మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యంతో పాటు మానసికోల్లాసాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం వివిధ క్రీడా పోటీలను వారు తిలకించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణవేణి,ఎంపీడీవో వేణు గోపాల్ రెడ్డి,ఎస్ఐ వీరభద్రం, అదనపు ఎస్ఐ కోటేశ్వర్ రావు,మున్సిపల్ కమిషనర్ విజయానంద్, వివిధ పాఠశాలల సిబ్బంది, పీఈటీలు పాల్గొన్నారు.



# ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించిన తిరుమలేశ్






జనగామ టౌన్ నవంబర్ 6మేజర్ న్యూస్ సూర్య : జనగామ జిల్లా యశ్వంతపూర్ మండలం ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని మూడోరోజు తిరుమలేశ్ ప్రారంభించి, వాలంటీర్స్ చదువుకుంటూ సమాజ సేవ ద్వారా జాతీయ భావాలు శ్రమించే తత్వం, నాయకత్వ లక్షణాలను సమాజ రుగ్మతలపై స్పందించే గుణం, నలుగురితో కలిసి పనిచేయడం, దేశభక్తి కలిగి సంఘ సేవ చేసే యూనిఫామ్ లేని సైనికులుగా అపురూపమైన అవకాశాన్ని వాలంటర్లు పొందాలని సూచనలు చేశారు.ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు యశ్వంతపూర్ గ్రామపంచాయతీ సెక్రటరీ ఇఫ్తాకారుద్దీన్ ఆధ్వర్యంలో సిబ్బందితో ఇంటరాక్ట్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ వాలెంటర్లను ఉద్దేశించి జాతిని జాగృత పరిచి తద్వారా దేశాన్ని ఉజ్వల భవిష్యత్తులోకి నడిపించడంలోను, సామాజిక సేవలలో విద్యార్థులను భాగస్వాములను చేసి వారి వ్యక్తిత్వ వికాసానికి కృషి చేయడం మరియు విద్యార్థి యువత నిరాశ, నీస్పృహలకు గురికాకుండా అనవసర ఆవేశాలతో హింస మార్గం వైపు మరలకుండా అడ్డుకట్ట వేసే ప్రయత్నమే ఎన్ ఎస్ ఎస్ ప్రధాన ధ్యేయం అని అన్నారు. ఈ కార్యక్రమములో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మరిపెల్ల రవి ప్రసాద్, కళాశాల అధ్యాపకులు సేవా సమ్మయ్య మరియు వాలంటీర్స్ పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలల్లో పనిచేసే పండిట్, పిఇటి పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలి

- టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో మూడు దశల ఆందోళన కార్యక్రమాలు
- నవంబర్ 12 ,13న పాఠశాలల ముందు నవంబర్ 24న అన్నిజిల్లా కేంద్రాలలోని ఐటీడీఏ కార్యాలయాల ముందు, డిసెంబర్ 12న కమిషనర్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శనలు
- టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్

కొత్తగూడ నవంబర్ 06 (మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కొత్తగూడ మండల సభ్యత్వ నమోదు సమస్యల సేకరణ కార్యక్రమం లో భాగంగా మండలంలోని వివిధ పాఠశాలలు సందర్శించనైనది ఈ సందర్భంగా జిల్లా శాఖ అధ్యక్షులు,బలాష్టి.రమేష్ మాట్లాడుతూ.. గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల,విద్యార్థుల టీచర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టి పి టి ఎఫ్ మూడు దశల కార్యక్రమానికి శ్రీకారం చుట్టినది అందులో గిరిజన పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.సమస్యలు పరిష్కరించాలని అధికారుల , ప్రజా ప్రతినిధుల కు అనేకమార్లు ప్రాతినిధ్యం చేసినప్పటికీ సమస్యలను పరిష్కరించడంలో తీవ్ర జాప్యం ప్రదర్శిస్తున్న సందర్భంలో సమస్యల పరిష్కారానికి అనివార్యంగా మూడు దశల ఉద్యమ కార్యాచరణను తీసుకోవడం జరిగిందని తెలిపారు. నవంబర్ 12 ,13న పాఠశాలల ముందు ,నవంబర్ 24న జిల్లాకేంద్రాలలోని ఐటీడీఏ కార్యాలయాల ముందు, డిసెంబర్ 12న కమిషనర్ కార్యాలయం ముందునిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న పండిట్, పీఈటి పోస్టులను అప్గ్రేడ్ చేసి వెంటనే ప్రమోషన్ల్లు కల్పించాలని, కాంటాక్ట్ రెసిడెంట్ టీచర్లను రెగ్యులరైజ్ చేసి, టైం స్కేలును వర్తింపజేయాలని,అన్ని పాఠశాలలకు ప్యాటర్న్ ప్రకారం ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేయాలని, ఆశ్రమ ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపా ధ్యాయుల పోస్టులను మంజూరు చేసి, ప్రతి ప్రాథమిక పాఠశాలకు సర్వీస్ పర్సన్లను నియమించాలని, గిరిజన ఆశ్రమ పాఠశాలలో వసతి గృహాలకు ప్రత్యేకంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసుకు పోస్టులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.అన్ని ఆశ్రమ పాఠశాలకు డిజిటల్ బోధనోపకరణాలు, సైన్స్ పరికరాలు మరియు కంప్యూటర్ ల్యాబ్ లను మంజూరు చేయాలన్నారు.నాన్ బోర్డర్ విద్యార్థులకు యునిఫారం,పాఠ్యపుస్తకాలు అందించాలని తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల సాంబయ్య మండల అధ్యక్ష కార్యదర్శులు రమేష్, నరసింహారావు, సూర్యనారాయణ, శంకర్ యాదగిరిపాల్గొన్నారు.




# విద్యాశాఖ సమాచారాన్ని సిద్ధం చేయాలి

- జిల్లా విద్యాధికారి రాజేందర్



కాటారం(మహా ముత్తారం), నవంబర్ 06, మేజర్ సూర్య న్యూస్: మహ ముత్తారం మండలం ములుగు పల్లె గ్రామంలో ఈనెల 8 నుంచి 15 వరకు ఆల్ ఇండియా సర్వీస్ ట్రైని ఉద్యోగులు ఫీల్డ్ స్టడీ , రీసెర్చ్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో కేంద్ర రాష్ట్ర పథకాల ద్వారా అమలుతున్న విద్యా కార్యక్రమాలను ప్రత్యక్షంగా పరిశీలిస్తారని , అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు పూర్తి సమాచారం తో ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దుమల్ల రాజేందర్ కోరారు. ములుగు పల్లె ఉన్నత పాఠశాలను సందర్శించి ప్రాథమిక పాఠశాల ,ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఉపాధ్యాయులకు తగు సలహాలు సూచనలు చేశారు. ఉపాధ్యాయులు అందరూ వాటికి సంబంధించి డేటాను సిద్ధం చేసుకుని వారికి సహకరించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ దుప్పటి రాజగోపాల్ తగిన విధంగా సలహాలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానో పాధ్యాయులు సకరం నాయక్ భూపాలపల్లి మండల విద్యాధికారి దేవానాయక్ ,డి సి ఈ బి అదనపు కార్యదర్శి చల్లా కిషన్ రెడ్డి, ఉపాధ్యాయులు దాసరి రాజేంద్ర ప్రసాద్, అనిల్ నాయక్ , కామిడి సతీష్ రెడ్డి ,ఎస్ చంద్రకళ ,జి సుధాకర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొంకల గీతారెడ్డి ,సంపంగి సదయ్య పాపి శెట్టి నాగరాజు ,కుత్తాటి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.